News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

# CK NEWS
చంద్ర కాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 05 | సంచిక :248 | ఖమ్మం | ఆదివారం, అక్టోబర్ 11, 2026 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad



## మొగాంబో మోదీ ప్రజాస్వామ్యాన్ని నాశనం చేస్తున్నారు

- చేసిన నేరాలకు మూల్యం చెల్లించాల్సిందే'
- చెన్నైలో జరిగిన ఛాత్రోన్ కీ గూంజ్ కార్యక్రమంలో రాహుల్ గాంధీ కీలక వ్యాఖ్యలు
- దేశంలో ప్రజల గొంతులను అణచివేసేందుకు మోదీ ప్రభుత్వం ప్రయత్నిస్తోంది
- గత 15 ఏళ్లుగా ఆయన సాగిస్తున్న నాటకం ముగింపు దశకు చేరుకుంది

# భవిష్యత్‌లో తీవ్ర సంక్షోభం

- విద్యుత్ సమస్య ఉంది - పొదుపుగా వాడుకోండి
- ఎల్‌నినో పరిస్థితులపై ఉన్నతాధికారులతో సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష
- ఎల్‌నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితులు, ప్రభుత్వం చేపట్టాల్సిన చర్యలపై చర్చించారు.
- వచ్చే జూన్ వరకు తాగు, సాగు నీరు, వ్యవసాయం, విద్యుత్ సరఫరాపై ఇప్పటి నుంచి వచ్చే పకడ్బందీ ముందస్తు ప్రణాళికలు రూపొందించాలని
- రాష్ట్రంలో తక్షణ చర్యలకు అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేయాలి



హైదరాబాద్

ఎల్‌నినో ప్రభావం వల్ల భవిష్యత్తులో తీవ్రమైన సంక్షోభం పొంచి ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హెచ్చరించారు. కోవిడ్ తరహాలో ఎల్‌నినో సంక్షోభాన్ని ఎదుర్కొనేలా కార్యచరణ ప్రణాళిక రూపొందించాలని అధికారులను సీఎం ఆదేశించారు. వచ్చే జూన్ వరకు తాగు, సాగు నీరు, వ్యవసాయం, విద్యుత్ సరఫరాపై ఇప్పటి నుంచి వచ్చే పకడ్బందీ ముందస్తు ప్రణాళికలు రూపొందించాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. విస్తృత ప్రచారం చేసి ప్రజలను భాగస్వాముల్ని చేయాలని చెప్పారు. త్వరలో మంత్రులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి తక్షణ చర్యలపై కీలక నిర్ణయాలు తీసుకోనున్నట్లు సీఎం వెల్లడించారు. ఎల్‌నినో పరిస్థితుల ప్రభావంతో అంతర్జాతీయ స్థాయిలో సంక్షోభ వివరాలు 2లో..



## ఎంఎస్‌ఎంఈ బలోపేతానికి సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్

- రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు
- ఎంఎస్‌ఎంఈలు లక్షలాది కుటుంబాలకు జీవనోపాధి కల్పిస్తూ పారిశ్రామికాభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తున్నాయి
- రాష్ట్రంలో ఈ రంగం అభివృద్ధికి తమ ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోంది
- దేశంలోనే తొలిసారిగా ఎంఎస్‌ఎంఈ పాలసీని తీసుకొచ్చిన ఘనత తెలంగాణకే దక్కింది

హైదరాబాద్

రాష్ట్రంలోని సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల ఎంఎస్‌ఎంఈను మరింత బలోపేతం చేసేందుకు ప్రత్యేకంగా 'సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్'ను ఏర్పాటు చేస్తామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు వెల్లడించారు.లఘు ఉద్యోగ్ భారతి (తెలంగాణ) ఆధ్వర్యంలో బంజారాహిల్స్ లోని తాజ్ డెక్కన్ లో శనివారం నిర్వహించిన "ఎల్ యూబీ ఎంఎస్‌ఎంఈ సౌత్ ఇండియా సమ్మిట్"ను ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ కేంద్రం ద్వారా "మేడ్ ఇన్ తెలంగాణ" బ్రాండ్ వివరాలు 2లో..



## గెలిస్తే నిజాయతీ ఓడితే అవకతవకలా

- ఈసీకి మద్దతుగా 124 మంది మాజీ ఐఏఎస్, ఐఎఫ్‌ఎస్‌ల బహిరంగ లేఖ
- భారత ఎన్నికల సంఘానికి, సర్ ప్రక్రియకు మద్దతుగా 124 మంది సభ్యుల మాజీ ఐఏఎస్, ఐఎఫ్‌ఎస్ అధికారుల బృందం ఒక బహిరంగ లేఖను విడుదల
- ఎలాంటి సరైన ఆధారాలు లేకుండా ఓట్ల చోరీ జరిగిందని, ఎన్నికల రిగ్గింగ్ అని ఆరోపణలు చేయడం సరికాదు

## నలుగురు మాజీ సీఎంలు, 7వేల మంది అరెస్ట్

- దిల్లీలో ఉద్రిక్తతకు దారితీసిన సీజేపీ నిరసన
- సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని, ఓటర్ల జాబితాలో అక్రమాలను అరికట్టాలని డిమాండ్ చేస్తూ సీజేపీ చేపట్టిన ఆందోళనలు ఉద్రిక్తతకు దారితీశాయి
- నిరసనల్లో పాల్గొనేందుకు వచ్చిన నలుగురు మాజీ ముఖ్యమంత్రులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.



## రాష్ట్రంలో ఘనంగా ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు



- రాష్ట్రంలో తీరొక్క పూలతో బతుకమ్మను పేర్చి వైభవంగా ఉత్సవాలను నిర్వహిస్తున్నారు
- రోజుల పాటు బతుకమ్మ సంబురాలు కనుల పండువగా జరగనున్నాయి.
- పెళ్లైన పడతులు పుట్టింటికి వచ్చి ఆనందంగా జరుపుకునే పండుగ ఇది



## విమానంలో పైలట్ స్మిత్‌పై దాడి కేసు నమోదు చేసిన ఎన్ఐఏ

- విమానం గాల్లో ఉండగానే కెప్టెన్ స్మిత్ మచ్చుర్‌పై కో పైలట్ కత్తితో దాడి చేసిన ఘటనపై కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం
- కేసును జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ)కు అప్పగించింది.
- ఘటన వెనుక ఏదైనా పెద్ద కుట్ర ఉందా అనే అంశాన్ని కూడా ఎన్ఐఏ పరిశీలించనుంది.

# కాంగ్రెస్‌కు ఎదురుదెబ్బ






- ఆర్టీసీ ఎన్నికల్లో ఓటమి!
- ప్రశాంతంగా ఆర్టీసీ గుర్తింపు సంఘం ఎన్నికలు
- ఆర్టీసీ గుర్తింపు ఎన్నికల్లో ఏఐటీయూసీ అనుబంధ ఈయూ కూటమి విజయం
- కాంగ్రెస్ ప్రభుత్వం మద్దతు అందించిన తెలంగాణ వర్కర్స్ యూనియన్‌కు కార్మికులు గట్టి షాక్ ఇవ్వడం రాష్ట్ర రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది.
- తెలంగాణలో దశాబ్ద కాలం తర్వాత జరిగిన ఆర్టీసీ గుర్తింపు సంఘం ఎన్నిక తుది ఘట్టానికి చేరింది

హైదరాబాద్

తెలంగాణలో ఆర్టీసీ గుర్తింపు సంఘం ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. పదేళ్ల తర్వాత ఎన్నికలు జరగడంతో కార్మిక సంఘాలు అధికారంలోకి వచ్చేందుకు విస్తృత ప్రచారాలు నిర్వహించాయి. ఆర్టీసీ గుర్తింపు ఎన్నికల్లో ఏఐటీయూసీ అనుబంధ ఈయూ కూటమి విజయం దిశగా దూసుకెళ్తోంది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం మద్దతు అందించిన తెలంగాణ వర్కర్స్ యూనియన్‌కు కార్మికులు గట్టి షాక్ ఇవ్వడం రాష్ట్ర రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. తెలంగాణలో దశాబ్ద కాలం తర్వాత జరిగిన ఆర్టీసీ గుర్తింపు సంఘం ఎన్నిక తుది ఘట్టానికి చేరింది. రాష్ట్రవ్యాప్తంగా జరిగిన ఎన్నికల్లో 98 శాతం పోలింగ్ నమోదైంది. బరిలోకి దిగిన మూడు కూటముల్లో ఎంప్లాయిస్ యూనియన్ కూటమి విజయం దిశగా దూసుకెళ్తోంది. మొత్తం 11 రీజియన్లలో ఎనిమిదింటిలో ఓట్ల లెక్కింపు ప్రక్రియ పూర్తైంది. ఇందులో 5 రీజియన్లలో ఈయూ వివరాలు 2లో..

## పాకిస్థాన్‌లో మరో దారుణం..

- క్రైస్తవుడి ఇల్లు, షాప్‌కు నిప్పు.. 35 కుటుంబాల వలస
- పాకిస్థాన్‌లో క్రైస్తవుడిపై దైవదూషణ ఆరోపణలు
- ఆగ్రహంతో ఇల్లు, దుకాణాన్ని తగలబెట్టిన ముస్లిం మూక
- భయంతో 35కు పైగా క్రైస్తవ కుటుంబాలు గ్రామం విడిచి పరారీ
- భారీగా పోలీసుల మోహరింపు, దర్యాప్తు ప్రారంభం
- దైవదూషణ చట్టాల దుర్వినియోగంపై తీవ్ర ఆందోళన



# భవిష్యత్‌లో తీవ్ర సంక్షోభం

-మొదటిపేజీ తరువాయి
పరిస్థితులు తలెత్తుతున్న నేపథ్యంలో రాష్ట్రంలో తక్షణ చర్యలకు అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఎల్‌నినో పరిస్థితులపై ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. భవిష్యత్?లో తీవ్రమైన సంక్షోభం ఎదుర్కోవాల్సిన ప్రమాదం పొంచి ఉన్నందున చేపట్టాల్సిన కార్యాచరణపై అధికారులతో సుదీర్ఘంగా చర్చించారు. ముఖ్యంగా తాగు, సాగు నీరు, వ్యవసాయం, విద్యుత్ సమస్యల విషయంలో సరైన యాక్షన్ ప్లాన్ రూపొందించాల్సిందేనని సీఎం స్పష్టం చేశారు.
ఎల్‌నినో ప్రభావంతో రాబోయే సంక్షోభాన్ని ముందుగా గుర్తించకపోతే భవిష్యత్?లో తీవ్రమైన సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుందని తెలిపారు. సమస్యలను ఎదుర్కోవడానికి అవసరమైన అన్ని రకాల ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ప్రజలను అప్రమత్తం చేసి అవగాహన కల్పించాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. రాబోయే 8 నెలలు ఎల్‌నినో సంక్షోభాన్ని ఎదుర్కోవడంలో కీలకమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. ఈ ఎనిమిది నెలలు ప్రతీ కార్యాచరణలో ప్రజలను భాగస్వాములను చేయాలని తెలిపారు. రైతులు వేసిన పంటల పరిస్థితులను అంచనావేసి పంట చేతికొచ్చే వరకు నీటి కొరత లేకుండా చూడాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. భవిష్యత్?లో నీటి సమస్య తీవ్రతరం కాకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని,



చుక్క నీరు కూడా వృథా కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఎల్‌నినో సంక్షోభాన్ని ఎదుర్కొనేందుకు పకడ్బందీ కార్యచరణ ప్రణాళిక రూపొందించాలని అధికారులను ఆదేశించారు. రాబోయే రోజుల్లో విద్యుత్ సమస్య తీవ్రతరమయ్యే ప్రమాదం పొంచి ఉందని సీఎం తెలిపారు. రాష్ట్రానికి అవసరమైన విద్యుత్ కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం ఎంత ఖర్చు చేసేందుకైనా సిద్ధంగా ఉన్నప్పటికీ మార్కెట్?లో విద్యుత్ అందుబాటులో లేదన్నారు. అందుకే అందుబాటులో ఉన్న విద్యుత్?ను పొదుపుగా వాడుకోవాల్సిన అవసరం ఉందని సీఎం సూచించారు. విద్యుత్ ఆధారిత పనులను సాధ్యమైనంత వరకు తాత్కాలికంగా వాయిదా వేసుకునేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు.

**ఆర్థిక సాయం అందించాలి**

రాష్ట్రంలో ఎల్‌నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితులపై త్వరలో మంత్రులతో ప్రత్యేక సమావేశంలో చర్చించనున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. వర్షపాతం తగ్గిన ప్రాంతాల్లో పరిస్థితులు, రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, ప్రభుత్వం చేపట్టాల్సిన తక్షణ చర్యలపై చర్చించి పలు కీలక నిర్ణయాలు తీసుకోనున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో సుమారు 215 మండలాల్లో వర్షాభావ పరిస్థితులున్నందున కరవు మండలాల ప్రకటనతో పాటు తగినంత ఆర్థిక సాయం అందించాలని ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి విజ్ఞప్తి చేసిందని, 20 వేల కోట్ల ప్రత్యేక ప్యాకేజీ కేటాయించాలని కోరిందని సీఎం గుర్తు చేశారు. వీబీ జీ రామ్‌జీ పథకంలో భాగంగా 125 రోజుల ఉపాధికి అదనంగా మరో 50 రోజుల ఉపాధి కల్పించాలని కేంద్రాన్ని కోరాలని అధికారులకు సీఎం సూచించారు. అదనపు పని దినాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. అవసరమైతే అఖిలపక్షం ఏర్పాటు చేసే అంశాన్ని మంత్రుల సమావేశంలో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు. దసరా తరువాత గ్రామ స్థాయి నుంచి మండల, జిల్లా , రాష్ట్ర స్థాయి వరకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించేందుకు చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఎప్పటికపుడు పరిస్థితులను సమీక్షించేందుకు వార్ రూమ్ ఏర్పాటు చేయాలని, టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేయాలని సూచించారు. విద్యుత్ సరఫరాను ఎప్పటికప్పుడు సిఎంఓ ఉన్నతాధికారులు పర్యవేక్షించాలని సీఎం ఆదేశించారు. సమావేశంలో ఎంపీ వేం నరేందర్‌రెడ్డి, ప్రభుత్వ సలహాదారు రామకృష్ణారావు, సీఎస్ సంజయ్ జాజు, డీజీపీ సీవీ ఆనంద్, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## తెల్లాపూర్‌లో టౌన్ షిప్ ఏర్పాటు కోసం నోటిఫికేషన్ రద్దు చేసిన హైకోర్టు

ఏ అవసరాల కోసం భూసేకరణ చేపడుతున్నారన్న అంశంపై స్పష్టత ఇవ్వకుండా టౌన్ షిప్ ఏర్పాటు, భవిష్యత్ ప్రాజెక్టుల అభివృద్ధి పేరుతో జారీ చేసిన నోటిఫికేషన్ చట్ట ప్రకారం చెల్లదని హైకోర్టు తేల్చి చెప్పింది. మెదక్ జిల్లా రామచంద్రాపురం తెల్లాపూర్?లో ప్రతిపాదిత టౌన్షిప్ నిమిత్తం 2006లో జారీ చేసిన భూసేకరణ నోటిఫికేషన్, 2007లో జారీ చేసిన డిక్లరేషన్?ను రద్దు చేసింది. అవసరమైతే చట్ట ప్రకారం తిరిగి భూసేకరణ చేపట్టవచ్చంటూ పేర్కొంది.

**పిటీషనర్ల అభ్యంతరాలను తిరస్కరించడం సరికాదు**

రామచంద్రాపురం మండలం తెల్లాపూర్?లోని పలు సర్వే నెంబర్లలో 92 ఎకరాల భూసేకరణ నిమిత్తం 2006 ఫిబ్రవరిలో జారీ చేసిన నోటిఫికేషన్?ను సవాలు చేస్తూ తెల్లాపూర్ 'జి'బ్లాక్ ప్లాట్ ఓనర్స్ అసోసియేషన్?తోపాటు మరికొందరు దాఖలు చేసిన 8 పిటిషన్లపై జస్టిస్ వాకిటి రామకృష్ణారెడ్డి విచారణ చేపట్టి తీర్పు వెలువరించారు. ఇండస్ట్రియల్ ఎంప్లాయీస్ కోఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ సేకరించిన భూమిలో అసైన్డ్ కావడంతో ప్రభుత్వం స్వాధీనం చేసుకోగా, మిగిలినది పట్టా భూమి కావడంతో 594 ప్లాట్లను కొనుగోలు చేశారు. దీన్ని సేకరించడానికి అప్పటి హుడా జారీ చేసిన భూసేకరణ నోటిఫికేషన్?లో చట్టవిరుద్ధంగా ఉన్నాయని న్యాయమూర్తి పేర్కొన్నారు. టౌన్ షిప్ ఏర్పాటు, భవిష్యత్తు ప్రాజెక్టుల అభివృద్ధి అంటూ భూసేకరణ ఉద్దేశంపై అస్పష్టంగా ఉందన్నారు. అంతేగాకుండా భూ సేకరణ చట్టంలోని సెక్షన్ 5ఎ కింద విచారణ నామమాత్రంగా జరిగిందని వ్యాఖ్యానించారు. భూమి పూర్వాపరాలను పరిగణనలోకి తీసుకోకుండా సరైన




కారణాలను పేర్కొనకుండా పిటీషనర్ల అభ్యంతరాలను తిరస్కరించడం సరికాదన్నారు. అభ్యంతరాలను స్వీకరించి పరిష్కరించినట్లు చూపితే సరిపోదని, అవసరమైతే తదుపరి విచారణ జరిపి తగిన కారణాలతో నిర్ణయం వెలువరించాల్సి ఉందన్నారు. ఇదే భూసేకరణ నోటిఫికేషన్?లో భాగమైన భూములకు చెందిన భూసేకరణను 2006 ఫిబ్రవరిలో రద్దు చేసిందని, అందువల్ల ఒకే నోటిఫికేషన్?ను సంబంధించి లోపాలను గుర్తించినప్పుడు అదే పరిస్థితుల్లో ఉన్న ఇతర భూ యజమానుల విషయంలో భిన్నమైన నిర్ణయం తీసుకోలేమని అన్నారు. భూసేకరణ నోటిఫికేషన్లను రద్దు చేస్తూ అవసరమైతే చట్టం నిర్దేశించిన ప్రకారం తిరిగి భూసేకరణ ప్రక్రియ చేపట్టవచ్చంటూ తీర్పు వెలువరించారు.

## ఒరిజినల్ మీ దగ్గరే ఉన్నా డూప్లికేట్ పేపర్లతో
# స్థలం మార్టిగేజ్ చేస్తున్న ముఠాలు

తక్కువ ధరకు స్థలం వస్తుందని ఊరు శివార్లలో స్థలం కొని అక్కడ పడేశారా ఎందుకైనా మంచిది ఒకసారి వెళ్లి చూసుకోండి. ఎప్పుడో పాతిక, ముప్ఫై ఏళ్లనాడు ఆస్తి కొనేసి అమెరికా వెళ్లిపోయారా మీ ప్రాపర్టీపై ఆశలు వదులుకోవాల్సిందే. పత్రాలు మన దగ్గరే ఉన్నాయి. ఆస్తి ఎక్కడికి పోతుందులేనని నిశ్చింతగా ఉన్నారా? మీ కళ్లే మిమ్మల్ని నమ్మలేనంతగా నకిలీ పత్రాలు వారి చేతుల్లో ఉంటాయి. రెండింటిని పక్కపక్కన పెడితే ఏదీ మీదో కూడా మీరు పోల్చుకోలేరు. అసలు మీ చేతుల్లో ఉన్న పత్రాలతో పనేలేదు. ఎందుకంటే ఇప్పటికే ఆ స్థలం ముగ్గురు, నలుగురు చేతులు మారిపోయి ఉంటుంది. మీరు కోర్టుకు వెళ్లినా నిరూపించుకోలేనంతగా అధికారుల సంతకాలు సైతం ఫోర్జరీ చేసి కోట్ల విలువైన స్థలాలు కొట్టేస్తున్నారు. మార్టగేజ్ ఆస్తులను విడిపించి ఇష్టానుసారం అమ్ముకుంటున్నారు. దీనికోసం ఏకంగా నకిలీ అధికారులతో వేషాలు వేయించడం సంతకాలు ఫోర్జరీ చేయడం, దొంగ స్టాంప్‌లు సృష్టించడం చేస్తున్నారు.

**సులభంగా డబ్బులు సంపాదించాలని**

కాకినాడకు చెందిన దేవగుప్తపు వెంకట సత్యనారాయణ హైదరాబాద్ ఎల్బీనగర్‌లో ఉంటున్నాడు. గతంలో డాక్యుమెంట్ రైటర్‌గా పనిచేసిన అనుభవం ఉండటంతో రిజిస్ట్రేషన్ పత్రాలు, ఆస్తుల రిజిస్ట్రేషన్‌పై మంచి అవగాహన ఉంది. సరూర్‌నగర్‌కు చెందిన పోలె జనార్ధన్‌తో కలిసి ఇక్కడే ఓ మీసేవా కేంద్రం నిర్వహించాడు. ఇద్దరూ కలిసి సులభంగా డబ్బులు సంపాదించాలన్న కాంక్షతో నకిలీ పత్రాల దందాకు తెరలేపారు. యూసఫ్‌గూడకు చెందిన మహమ్మద్ జహీర్ అహ్మద్, గులాం మహ్మద్‌ఖాన్‌తో ఒప్పంద కుదుర్చుకున్నారు. వీరు మార్టిగేజ్ నుంచి ఆస్తిని విడిపించుకోవాలనుకునే వారికి



గాలం వేస్తారు. మొత్తం పని తామే చూసుకుంటామంటూ వారిని నమ్మించి సత్యనారాయణ దగ్గరకు తీసుకొస్తారు. ఇక అక్కడ నుంచి అసలు కథ మొదలవుతుంది.

**ఫోర్జరీ సంతకాలు చేసి, నకిలీ స్టాంప్‌లు**

కొత్తపేటకు చెందిన చెడీల శివనాగేశ్వరరావును జీహెచ్ ఎంసీ టౌన్ ప్లానింగ్ అధికారిగా, యెంపల్లి మహిపాల్‌రెడ్డిని హెచ్ ఎండీఏ అధికారిగా చూపించి వారిని నమ్మిస్తారు. మరో ఇద్దరిని సాక్షులుగా నియమిస్తారు. ప్రభుత్వ అధికారులతో మాట్లాడి తనఖాలో ఉన్న మీ ఆస్తులు విడిపిస్తామని చెబుతారు. అధికారుల పేర ఫోర్జరీ సంతకాలు చేసి, నకిలీ స్టాంప్‌లు వేసి మార్టిగేజ్ రిలీజ్ డీడ్లు, జీపీఏలు, సేల్ డీడ్లు వంటి నకిలీ ప్రత్రాలు సృష్టిస్తున్నారు. అనంతరం వాటి ద్వారా స్థలాలను ఒకరి తర్వాత మరొకరికి అమ్మేస్తున్నారు. అలాగే ఏళ్ల తరబడి ఖాళీగా స్థలాలపై కన్నేసి వాటికి నకిలీ ప్రత్రాలు సృష్టించి యజమానులకు తెలియకుండానే ఇతరులకు అంటగట్టేస్తున్నారు.
"ఏదైతే ఖాళీ జాగా ఉంటుందో దానికి సీసీ అప్లై చేస్తారు. ఆ తర్వాత సర్టిఫైడ్ సేల్ డీడ్ ఈ డాక్యుమెంట్‌కి సంబంధించి ఎస్ఆర్‌వోకి అప్లై చేస్తారు. వాళ్లే సర్టిఫైడ్ సేల్ ఒకటి తయారు చేసి పాతగా పాత సేల్ డీడ్‌లా చూపించే విధంగా లేదంటే ఒరిజినల్ వాళ్లు చనిపోయినట్టుగా, అసలైన వాళ్లు చనిపోవడంతో వాళ్ల పాత సేల్ డీడ్‌గా తదనంతరం వచ్చిన వాళ్ల పేరు మీద చేస్తున్నట్టు ఒక జీపీఎస్ సృష్టిస్తారు. మరో రెండు నెలల తర్వాత ఇంకొక సేల్ డీడ్ మరొకరికి అమ్మినట్టుగా సెకండ్ సేల్ డీడ్‌ని సృష్టిస్తారు"

**ఎల్బీ నగర్ పరిధిలోనే దందా**

ఇప్పటి వరకు కోట్ల విలువ చేస్తే ఆస్తులను నకిలీ పత్రాలు సృష్టించి మార్టిగేజ్ నుంచి విడిపించినట్లు నాటకమాడి ఇతరులకు అమ్మేసినట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది. హయత్‌నగర్ సమీపంలోని పసుమాములలో 1250 చదరపు గజాలతో పాటు బాటసింగారంలో ఏకంగా 6 వేల చదరపు గజాల స్థలానికి నకిలీ మార్టిగేజ్ పత్రాలు సృష్టించి ఆస్తులను విడిపించినట్లు పోలీసులు గుర్తించారు.

**ప్రధాన నిందితునిపై గతంలోనూ కేసులు**

ఎల్బీనగర్‌లోని ఓ ఇంట్లో నకిలీ పత్రాలు తయారు చేస్తున్నారన్న సమాచారంతో ఎస్?వోటీ పోలీసులు దాడి చేసి సత్యనారాయణతోపాటు మరో నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేశారు. మరో ఆరుగురు పరారీలో ఉన్నారు. నకిలీ పత్రాలు, స్టాంప్‌లు స్వాధీనం చేసుకున్నారు. ప్రధాన నిందితుడు సత్యనారాయణపై ఇప్పటికే 10 కేసులు ఉన్నాయి. ఆస్తులు కొనేప్పుడు అన్ని విధాల విచారణ చేసుకున్న తర్వాతే కొనుగోలు చేయాలని పోలీసులు సూచిస్తున్నారు. నకిలీ పత్రాల వ్యవహారం భయటపడటంతో వీరిని నమ్మి స్థలాలు కొనుగోలు చేసిన వారంతా ఆందోళన చెందుతున్నారు. అలాగే ఇది కేవలం వీళ్లకే పరిమితం కాలేదని ఇలాంటి ముఠాలు హైదరాబాద్‌లో చాలా ఉన్నాయని పోలీసులు తెలిపారు. వారందరినీ పట్టుకుంటామని హెచ్చరించారు.

## ఎంఎస్ఎంఈ బలోపేతానికి సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్



-మొదటిపేజీ తరువాయి
విశ్వవ్యాప్తమయ్యేలా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, మార్కెట్ అవకాశాలు, పెట్టుబడుల అనుసంధానం తదితర అంశాల్లో ఎంఎస్ఎంఈలకు మార్గ నిర్దేశం చేస్తామన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... ఎంఎస్ఎంఈలు లక్షలాది కుటుంబాలకు జీవనోపాధి కల్పిస్తూ పారిశ్రామికాభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తున్నాయన్నారు. రాష్ట్రంలో ఈ రంగం అభివృద్ధికి తమ ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. దేశంలోనే తొలిసారిగా ఎంఎస్ఎంఈ పాలసీని తీసుకొచ్చిన ఘనత తెలంగాణకే దక్కిందన్నారు.
క్షేత్రస్థాయిలో ఎంఎస్ఎంఈలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, వాటికి ఆచరణాత్మక పరిష్కారాలు చూపించేందుకు నెలకోసారి ప్రత్యేకంగా గ్రీవెన్స్ డే ను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. హైదరాబాద్‌తో పాటు శివారు ప్రాంతాల్లోని పారిశ్రామిక వాడల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామన్నామని ఈ సందర్భంగా మంత్రి పేర్కొన్నారు. తెలంగాణ ఎంఎస్ఎంఈ ఉత్పత్తులను జాతీయ, అంతర్జాతీయ మార్కెట్లతో అనుసంధానం చేసేందుకు ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నామని..మారుతున్న మార్కెట్ అవసరాలకు అనుగుణంగా నాణ్యత, సాంకేతికత, నైపుణ్యాభివృద్ధి, ఉత్పత్తి సామర్థ్యం పెంపుపై ఎంఎస్ఎంఈలు దృష్టి సారించాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్ బీఐ ఎండీ రామ్మోహన్ రావు, లఘు ఉద్యోగ్ భారతి(తెలంగాణ) ప్రతినిధులు వై.వెంకటేశ్వర్లు, కె.నరేంద్రనాథ్ దత్, ఓం అనూజ్ ఖడేల్వాల్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో ఘనంగా ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు



రాష్ట్రంలో బతుకమ్మ సంబురాలు మొదలయ్యాయి. తీరొక్క పూలతో బతుకమ్మను పేర్చి వైభవంగా ఉత్సవాలను నిర్వహిస్తున్నారు. రకరకాల పూలతో, సాంప్రదాయ దుస్తులతో మహిళలు, చిన్నారులు బతుకమ్మను పేర్చి ఆడిపాడారు. మహిళలు సహజసిద్ధమైన తీరొక్క పూలతో ఇంటింటా బతుకమ్మను పేర్చి పసుపు, కుంకుమలతో గౌరమ్మను చేసి భక్తిశ్రద్ధలతో కొలుస్తారు. తొలిరోజు ఎంగిలిపూల బతుకమ్మ ఆ తర్వాత వరుసగా అటుకుల బతుకమ్మ, ముద్ద పప్పు బతుకమ్మ, నానబియ్యం బతుకమ్మ, అట్ల బతుకమ్మ, అలిగిన బతుకమ్మ, వేపకాయల బతుకమ్మ, వెన్నముద్దల బతుకమ్మ ఉత్సవాలు జరుగుతాయి. ఇలా రోజుకొక్క పేర్లతో పిలుచుకుంటూ బతుకమ్మలు తయారు చేసి గౌరీ దేవికీ రోజుకొక రకంగా పిండివంటలు నైవేద్యంగా సమర్పిస్తారు. చివరిరోజు సద్దుల బతుకమ్మను రాష్ట్ర వ్యాప్తంగా అత్యంత ఘనంగా నిర్వహిస్తారు.

**బతుకునిచ్చే పండుగ**

తంగేడు, గునుగు, కట్ల, గుమ్మడి మొదలైన పూలతో చేసిన బతకమ్మలు నేటి నుంచి ఇంటింటా కనువిందు చేస్తాయ్. పెళ్లైన పడతులు పుట్టింటికి వచ్చి ఆనందంగా జరుపుకునే పండుగ ఇది. ఇళ్ల ముంగిళ్లలోనూ ఆలయాలు కూడళ్ల వద్దా, చెరువు గట్టల వద్దా బతుకమ్మలను ఒక్క చోటుకు చేర్చి పాటలు పాడి నృత్యాలు చేస్తారు

**పూలను పేర్చి ఆటపాటలతో సందడి**

హైదరాబాద్‌లోని రవీంద్రభారతి, శిల్పారామంతో పాటు వరంగల్, హనుమకొండ, సంగారెడ్డి, మెదక్, కరీంనగర్ తదితర చోట్ల పెద్ద సంఖ్యలో మహిళలు, చిన్నారులు ఒక్క చోట చేరి తీరొక్క పూలతో బతుకమ్మను అందంగా పేర్చి చప్పట్లు కొడుతూ చుట్టూ తిరుగుతూ ఆడి పాడారు. బతుకమ్మ నిర్వహణ కోసం పురపాలక, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలు ప్రత్యేక ఏర్పాట్లు చేశాయి. పండగ జరిగే ప్రాంతాలు, ఘాట్లు, మైదానాలకు వెళ్లే రహదారుల మరమ్మతుతో పాటు విద్యుత్, తాగునీరు అందుబాటులో ఉంచారు. మెదక్ జిల్లాలో పలు గ్రామాలలో ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని శ్రీ కోదండ రామాలయం, బాలాజీ మఠం, హౌసింగ్ బోర్డు తదితర కాలనీల్లో మహిళలు, చిన్నారులు సంప్రదాయ దుస్తులు ధరించి వేడుకల్లో పాల్గొన్నారు. రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి, వాటి చుట్టూ చేరి బతుకమ్మ పాటలు పాడుతూ ఉత్సాహంగా ఆడి పాడారు.

## కాంగ్రెస్‌కు ఎదురుదెబ్బ..

-మొదటిపేజీ తరువాయి
కూటమి, 3 రీజియన్లలో తెలంగాణ మజ్దూర్ యూనియన్ విజయం సాధించాయి. ఎన్నికల ఫలితాలు ఈయూ కూటమికే అనుకూలంగా ఉండడంతో తమ గెలుపు ఖాయమని ఈయూ కూటమి ధీమా వ్యక్తం చేస్తోంది. కాగా, దూర ప్రాంత సర్వీసులకు డ్యూటీకి వెళ్లిన సిబ్బంది 14, 15




తేదీల్లో పోస్టల్ బ్యాలెట్ల ద్వారా ఓటు వేయనున్నారు. ఆ సంఖ్య వందలలోనే ఉంటుందని, ఫలితాలపై ప్రభావం చూపదని ఈయూ తెలిపింది. ఈ నెల 17న ఫలితాలు అధికారికంగా వెలువడనున్నాయి.
ఇదిలా ఉండగా.. ఆర్టీసీ కార్మిక సంఘం ఎన్నికల్లో ఓటమిపై అధికార కాంగ్రెస్ పార్టీ పోస్టుమార్టం చేపట్టింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఎన్నికల సరళిపై నివేదిక తెప్పించుకున్నట్టు సమాచారం. ఈ క్రమంలో సొంత పార్టీ నేతలే ప్రత్యర్థి యూనియన్‌కు మద్దతు ఇచ్చినట్టు తెలుస్తోంది. కొన్ని జిల్లాల్లో మంత్రులు, ఎమ్మెల్యేలు లైట్ తీసుకోవడం వల్ల ఓడిపోయారని రిపోర్ట్ వచ్చినట్టు సమాచారం. ఖమ్మం, నల్లగొండ మినహా మిగతా జిల్లాల్లో ఎమ్మెల్యేలు, ఇంఛార్జీలు ఎన్నికలను పట్టించుకోలేదని తేలింది. కాగా, ఎన్నికల్లో వార్ వన్ సైడ్ ఉంటుందని భావించిన కాంగ్రెస్‌కు ఎదురుదెబ్బ తగిలింది. ఇక, గ్రేటర్ పరిధిలో 26 యూనిట్లలో కేవలం 3 స్థానాల్లో మాత్రమే విజయం సాధించడంతో కాంగ్రెస్‌లో అంతర్మథనం నెలకొంది.

## సంపూర్ణ సువార్త 25 వ, వార్షికోత్సవంలో,

దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి.



**అక్టోబర్ 10 సీ కే న్యూస్ చేగుంట :** దొమ్మాట గ్రామంలో నిర్వహించిన అగాపే సంపూర్ణ సువార్త సంఘం నిర్వహించిన 25 వ, వార్షికోత్సవం (సిల్వర్ జూబ్లీ) వేడుకల్లో ముఖ్య అతిథిగా దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి,పాల్గొన్నారు. ఈ సందర్భంగా చర్చి నిర్వాహకులు వారిని శాలువాతో ఘనంగా సన్మానించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ..

యేసు ప్రభువు ఆశీస్సులు దుబ్బాక నియోజకవర్గ ప్రజలందరిపై సంపూర్ణంగా ఉండాలని ప్రార్థించారు. నియోజకవర్గంలో ఇప్పటికీ అయిన సమృద్ధిగా వర్షాలు కురిసి, పాడిపంటలు సుభిక్షంగా పండాలని, రైతుల ఇళ్లలో ఆనందం వెల్లివిరియాలని, ప్రతి రైతు కుటుంబం సుఖసంతోషాలతో వర్ధిల్లాలని యేసయ్యను ప్రార్థించారు,రైతు కళ్లలో ఆనందం కనిపించాలి.ప్రతి రైతు మొఖంలో ఆనందం చూస్తూ పచ్చని పంటలు పరవళు తొక్కాలి.. ప్రతి ఇంటా సుఖసంతోషాలు వెల్లివిరియాలి. యేసు ప్రభువు కృపాకటాక్షాలు ప్రజలఅందరిపై ఎల్లప్పుడూ ఉండాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు.

అగాపే సంపూర్ణ సువార్త సంఘం 25 ఏళ్ల ఆధ్యాత్మిక ప్రస్థానం మరింత విజయవంతంగా కొనసాగాలని, యేసు ప్రభువు ఆశీస్సులతో ప్రజలందరూపై,ఉంటూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ఆ దేవుని ఆకాంక్షించారు.

## ప్రతిభ కనబరిచిన పోలీసు సిబ్బందికి నగదు రివార్డులు, ప్రశంసా పత్రాలు

- నేరాల నియంత్రణలో ప్రతి ఒక్కరూ సమర్థవంతంగా పనిచేయాలి
- కృషి చేసిన సిబ్బందికి తగిన గుర్తింపు, ప్రోత్సాహం లభిస్తుంది
- ఐదుగురు సిబ్బందికి రివార్డులు అందజేసిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్



**సికె.న్యూస్. ప్రతినిధి అదిలాబాద్:** నేరాల నియంత్రణలో భాగంగా ప్రతిభ కనబరిచి నిందితులను పట్టుకోవడంతో పాటు దొంగిలించిన వస్తువులను రికవరీ చేసిన ఐదుగురు పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ అభినందించి నగదు రివార్డులు, ప్రశంసా పత్రాలను అందజేశారు.రైల్వే స్టేషన్ పరిసరాల్లో మొబైల్ ఫోన్ల దొంగతనాలను అరికట్టేందుకు ఏర్పాటు చేసిన ప్రత్యేక బృందం తనిఖీల్లో సంజయ్ నగర్‌కు చెందిన సయ్యద్ అజీజ్ అనే నిందితుడి వద్ద మూడు మొబైల్ ఫోన్లు లభించగా, వాటిని రికవరీ చేసి కేసు నమోదు చేశారు. ఈ ఘటనలో ప్రతిభ కనబరిచిన జె. రమేష్, పి. రాహుల్, కిషోర్ కుమార్‌లను ఎస్పీ అభినందించారు.అదేవిధంగా ఆదిలాబాద్ బస్టాండ్‌లో బస్సు ఎక్కుతున్న వ్యక్తి వద్ద నుంచి పర్సు దొంగిలించేందుకు ప్రయత్నించిన జైనథ్‌కు చెందిన సునీల్ బంసోడెను రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్న స్పెషల్ పార్టీ సిబ్బంది ఎస్. రాకేష్‌ను, రిమ్స్ ఆసుపత్రి వద్ద మరొకరి వాహన రిజిస్ట్రేషన్ నంబర్‌ను తన వాహనానికి ఉపయోగిస్తున్న ఉన్కేశ్వర్‌ను పట్టుకోవడంలో కీలకంగా వ్యవహరించిన స్పెషల్ పార్టీ కానిస్టేబుల్ జి. వికాస్‌ను ఎస్పీ అభినందించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీసు సిబ్బంది విధుల పట్ల అంకితభావంతో, అప్రమత్తంగా పనిచేస్తూ నేరాల నియంత్రణకు కృషి చేయాలని సూచించారు. సమర్థవంతంగా పనిచేసి మంచి ఫలితాలు సాధించే సిబ్బందికి తగిన గుర్తింపు, ప్రోత్సాహం అందిస్తామని తెలిపారు.

## బతుకునీయవే బతుకమ్మ.. సిరులు నింపవే గౌరమ్మ

- ప్రకృతితో అనుబంధానికి ప్రత్యేక బతుకమ్మ
- ఆడపడుచులందరికీ బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు
- మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్




**షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు సి కె న్యూస్ ప్రతినిధి అక్టోబర్ 10 :** తెలంగాణ సంస్కృతి విలక్షణమైనది.ప్రజలు జరుపుకొనే పండుగల్లో 'బతుకమ్మ' ప్రత్యేకమైనది. బతుకమ్మ తెలంగాణ సంస్కృతి,సంప్రదాయాలకు ప్రతీక. ప్రకృతిని ఆరాధిస్తూ, పూజిస్తూ తెలంగాణ సాంస్కృతిక అస్తిత్వాన్ని ప్రపంచానికి చాటిచెప్పే పండుగ బతుకమ్మ అని మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్ అన్నారు. ముందుగా ఆడపడుచులందరికీ బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..గత పదేళ్లుగా అధికారికంగా బతుకమ్మ పండుగను నిర్వహించి మహిళలకు ఎంతో గౌరవాన్ని కల్పించిన కేసీఆర్‌కు ఆమె ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఆదివారం ఎంగిలిపువ్వు బతుకమ్మతో ప్రారంభమయ్యే బతుకమ్మ ఉత్సవాలను తెలంగాణ ఆడపడుచులు తొమ్మిదిరోజుల పాటు ప్రశాంత వాతావరణంలో ఘనంగా,జరుపుకోవాలన్నారు.మహిళలు ఇష్టంగా పూజించే గౌరమ్మ అందరికీ ఆరోగ్యాన్ని ఐష్టైశ్వర్యాలను ప్రసాదించాలని కోరుతూ మహిళలందరికీ శుభాకాంక్షలు ఆమె తెలిపారు.

# గుళ్లలో, ఇళ్లలో చోరీలకు పాల్పడుతున్న ముఠా అరెస్ట్

- వరుస దొంగతనాలకు పాల్పడిన నిందితుల అరెస్ట్
- బంగారు, వెండి ఆభరణాలు, నగదు, సెల్‌ఫోన్, వాహనాలు స్వాధీనం
- దొంగ సొత్తును కొనుగోలు చేసిన ఇద్దరు వ్యక్తుల గుర్తింపు
- ఆదిలాబాద్ రూరల్ సీఐ రహీం పాషా




**సికె.న్యూస్ ప్రతినిధి.ఆదిలాబాద్ :**
ఆదిలాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బాలాజీ హోమ్స్ కాలనీలో ఇంటి తాళం పగులగొట్టి దొంగతనానికి పాల్పడిన ముఠాను పోలీసులు పట్టుకున్నారు. విచారణలో భాగంగా ఆదిలాబాద్ పట్టణంలోని మహాలక్ష్మివాడ, మావల న్యూ హౌసింగ్ బోర్డు కాలనీలలో ఇళ్లలో దొంగతనాలు చేసినట్లు, ఆలయంలో చోరీకి ప్రయత్నించినట్లు నిందితులు వెల్లడించారు. నిందితుల వద్ద నుంచి నగదు, బంగారు, వెండి ఆభరణాలు, వన్‌ప్లస్ స్మార్ట్‌ఫోన్, టీవీఎస్ ఎక్స్‌ఎల్ మోపెడ్‌తో పాటు దొంగ సొత్తు విక్రయానికి ఉపయోగించిన ఆటోరిక్షాను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

తేదీ 02.10.2026న మధ్యాహ్నం సుమారు 12:30 గంటలకు ఆదిలాబాద్ రూరల్ మండలంలోని బాలాజీ హోమ్స్ కాలనీలో తాళం వేసి ఉన్న ఇంటిని గమనించిన నిందితులు తాళం పగులగొట్టి ఇంట్లోకి ప్రవేశించారు. రెండు బీరువాలను పగులగొట్టి ఐదు బంగారు ఉంగరాలు, ఒక చెవి కమ్మ, మూడు వెండి చైన్లు, రెండు వెండి బ్రాస్‌లెట్లు, రెండు వెండి గజ్జెలు, ఒక వన్‌ప్లస్ స్మార్ట్‌ఫోన్, రూ.50,000 నగదును దొంగిలించారు. అనంతరం నగదును తమలో పంచుకొని జల్సాలకు ఖర్చు చేసినట్లు విచారణలో వెల్లడైంది.

**ఇతర దొంగతనాల వివరాలు:**

తేదీ 26.09.2026న ఆదిలాబాద్ పట్టణంలోని మహాలక్ష్మివాడలో ఓ ఇంటి తాళం పగులగొట్టి బంగారు చెవి కమ్మ, వెండి కడియం దొంగిలించారు. తేదీ 30.09.2026న గణేశ్ మందిరం పక్కన ఉన్న చౌడేశ్వరి మందిరం తాళం పగులగొట్టి చోరీకి ప్రయత్నించారు. తేదీ 27.09.2026న మావల న్యూ హౌసింగ్ బోర్డు కాలనీలో ఓ ఇంట్లోకి చొరబడి బంగారు గుండ్లు, వెండి మెట్టెలు, వెండి చేతి ఉంగరాన్ని దొంగిలించారు. తేదీ 05.10.2026న అదే కాలనీలో మరో ఇంట్లో నుంచి రూ.10,000 నగదును దొంగిలించారు. తేదీ 06.10.2026న ఆదిలాబాద్ పట్టణంలోని మహాలక్ష్మివాడలో టీవీఎస్ ఎక్స్‌ఎల్ మోపెడ్‌ను దొంగిలించినట్లు నిందితులు విచారణలో వెల్లడించారు.

**నిందితుల వివరాలు:**

1. షేక్ సమీర్
2. అబ్దుల్ ఫయాజ్ గా/శీ రషీద్, వయస్సు 32 సంవత్సరాలు, వృత్తి కూలీ, నివాసం చిలుకూరి లక్ష్మీనగర్, ఆదిలాబాద్.
3. షారూఖ్ ఏ డాన్
4. నాయిని సతీశ్ గా/శీ రాజన్న, వయస్సు 36 సంవత్సరాలు, వృత్తి ఆటో డ్రైవర్, నివాసం దేవాపూర్ గ్రామం, తలమడుగు మండలం.
5. రామోజు రఘు గా/శీ సత్యనారాయణ, వయస్సు 45 సంవత్సరాలు, వృత్తి నగల తయారీ, నివాసం అశోక్ రోడ్, ఆదిలాబాద్.

**స్వాధీనం చేసుకున్న సొత్తు:**

నిందితుల వద్ద నుంచి రూ.20,000 నగదు, బంగారు ఉంగరం, బంగారు చెవి కమ్మలు, సుమారు 3.5 తులాల వెండి ఆభరణాలు, వన్‌ప్లస్ స్మార్ట్‌ఫోన్, టీవీఎస్ ఎక్స్‌ఎల్ మోపెడ్,ఏపీ01ఎ7802 నంబరు గల ఆటోరిక్షాను స్వాధీనం చేసుకున్నారు. నగల తయారీదారు సహాయంతో ఆభరణాలను పరిశీలించగా సుమారు 5 గ్రాముల బంగారు ఆభరణాలు లభించాయి.

ఇళ్లకు తాళాలు వేసి బయటకు వెళ్లే సమయంలో విలువైన వస్తువులు, నగదును ఇంట్లో ఉంచకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పోలీసులు సూచించారు. అనుమానాస్పద వ్యక్తులు కనిపించినా, దొంగతనాలకు సంబంధించిన సమాచారం తెలిసినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

ప్రధాన నిందితుడైన షేక్ సమీర్‌పై గతంలో 16 కేసులు, షేక్ ఫయాజ్ ఖాన్‌పై గతంలో 17 కేసులు నమోదైనట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది. వీరిపై గతంలో నమోదైన కేసుల వివరాలను కూడా పోలీసులు పరిశీలిస్తున్నారు.

ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ రూరల్ ఎస్సై వి విష్ణువర్ధన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తిమ్మాపూర్‌లో వివాహిత ఆత్మహత్య



కుటుంబ కలహాల నేపథ్యంలో ఘటన తల్లి ఫిర్యాదుతో కేసు నమోదు,

**షాద్ నగర్ నియోజకవర్గ కొత్తూర్ సికే ప్రతినిధి,అక్టోబర్10:** రంగారెడ్డి జిల్లా కొత్తూరు మండలం తిమ్మాపూర్ గ్రామంలో విషాద ఘటన చోటుచేసుకుంది ఓ అద్దె ఇంటిలో నివాసం ఉంటున్న సీమా కుమారి (20) అనే వివాహిత ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. ఈ ఘటన అక్టోబర్ 7న చోటుచేసుకోగా, మృతురాలి తల్లి గుడియా దేవి ఫిర్యాదు మేరకు కొత్తూరు పోలీసులు అక్టోబర్ 10న కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు జార్ఖండ్ నుంచి వలస వచ్చి నివాసం పోలీసుల ప్రాథమిక సమాచారం ప్రకారం సీమా కుమారి తన భర్త ధీరజ్ కుమార్ యాదవ్ (24) ఏడాదిన్నర వయస్సున్న కుమారుడితో కలిసి జీవిస్తోంది వీరు సుమారు ఏడాది క్రితం జీవనోపాధి కోసం జార్ఖండ్ రాష్ట్రం నుంచి తెలంగాణకు వచ్చి, కోతూర్ మండలం తిమ్మాపూర్ గ్రామంలో ఓ ఇంటిని అద్దెకు తీసుకుని నివాసం ఉంటున్నారు భర్త తన బంధువుల ఇంటికి వెళ్లాలని కోరగా సీమా కుమారి నిరాకరించినట్లు పోలీసుల ప్రాథమిక విచారణలో వెల్లడైంది ఈ విషయమై ఇద్దరి మధ్య చిన్నపాటి మనస్పర్థలు ఏర్పడినట్లు సమాచారం భర్త ఇంట్లో లేని సమయంలో సీమా కుమారి ఇంట్లోని సీలింగ్ ఫ్యాన్‌కు చున్నీతో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు ప్రాథమికంగా తెలిసింది

ఈ ఘటనపై మృతురాలి తల్లి గుడియా దేవి అక్టోబర్ 10న కొత్తూరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు

ఫిర్యాదు ఆధారంగా పోలీసులు కేసు నమోదు చేసి ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలపై దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## గూడూరులో వివాహిత ఆత్మహత్య

- కుటుంబ కలహాల నేపథ్యంలో ఘటన కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న కొత్తూర్ పోలీసులు,



**షాద్ నగర్ నియోజకవర్గ కొత్తూరు ప్రతినిధి,అక్టోబర్ 10:** రంగారెడ్డి జిల్లా కొత్తూరు మండలం గూడూరు గ్రామంలో పూజ (25) అనే వివాహిత శనివారం తెల్లవారుజామున ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు కొత్తూరు పోలీసులు తెలిపారు ఈ ఘటన స్థానికంగా గూడూర్ గ్రామంలో విషాదాన్ని నింపింది కొత్తూర్ పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం పూజకు 2023 జూన్ 30న వద్ద శివకుమార్ చారితో పెద్దల సమక్షంలో వివాహం జరిగింది వీరికి 22 నెలల కుమారుడు ఉన్నాడు దంపతులు గూడూరు గ్రామంలో నివాసం ఉంటున్నారు అక్టోబర్ 9వ తేదీ రాత్రి గుమ్మడికాయ విషయంలో పూజకు భర్త అయినా శివప్రసాద్‌తో గొడవ జరిగినట్లు ప్రాథమికంగా తెలిసింది అనంతరం భర్త శివకుమార్ చారి ఇంటికి ఆలస్యంగా చేరుకోగా తలుపులు లోపలి నుంచి మూసి ఉండటంతో బయట కారులో నిద్రించినట్లు పోలీసులు పేర్కొన్నారు శనివారం తెల్లవారుజామున చిన్నారి ఏడుపు వినిపించడంతో తలుపులు తెరిచి చూడగా ఇంటి రేకుల పైకప్పుకు చీరతో ఉరివేసుకున్న స్థితిలో పూజ కనిపించింది వెంటనే ఆమెను ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు మృతురాలి తండ్రి దున్నడిగళ్ల ప్రభాకర్ చారి పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో తన కుమార్తె మృతిపై ఎలాంటి అనుమానాలు లేవని పేర్కొన్నట్లు పోలీసులు తెలిపారు భర్త ఆలస్యంగా ఇంటికి రావడంతో మనస్తాపానికి గురై ఆమె ఆత్మహత్య చేసుకుని ఉండవచ్చని ఆయన అభిప్రాయపడినట్లు వెల్లడించారు మృతురాలి తండ్రి ఫిర్యాదు మేరకు అక్టోబర్ 10న కొత్తూర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

# సీపీఎం జాతీయ నాయకుల అరెస్టుకు నిరసన



**సి.కె. న్యూస్ -- వలిగొండ మండలం । అక్టోబర్ 10:** సీపీఎం జాతీయ కార్యదర్శి ఎం.ఏ. బేబీతో పాటు జాతీయ నాయకత్వాన్ని అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ శనివారం వలిగొండలో సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. కేంద్ర ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్‌ను వెంటనే తొలగించాలని నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య, మండల కార్యదర్శి సిర్పంగ స్వామి మాట్లాడుతూ ఎన్నికల కమిషన్‌పై నిరసన తెలిపేందుకు వెళుతున్న నాయకులను అరెస్టు చేయడం ప్రజాస్వామ్య హక్కులను కాలరాయడమేనని విమర్శించారు. నిరసనకారులపై పోలీసుల చర్యలు, రైళ్ల రద్దు ప్రజాస్వామ్యానికి విరుద్ధమని పేర్కొన్నారు. ఎన్నికల కమిషనర్‌ను తొలగించి, రాజ్యాంగబద్ధంగా ఎన్నికల కమిషన్‌ను నియమించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కూర శ్రీనివాస్, కల్లూరి రామచంద్రర్, కవిడే సురేష్, గర్దాసు నరసింహ, నానాచర్ల రమేష్, కొండూరు సత్తయ్య, శీలం ఇందిర, ద్యానబోయిన యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# సర్వోత్తమ్‌రెడ్డి గెలుపును ఎవరూ ఆపలేరు.

- నిరుద్యోగుల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుంది
- ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రులు,యువత కాంగ్రెస్ అభ్యర్థికి అఖండ విజయం అందించాలి
- మధిర మున్సిపల్ చైర్పర్సన్ సామినేని సుజాత
- భారీ మెజారిటీయే లక్ష్యంగా శ్రేణులంతా సైనికులా కష్టపడాలి.

**మధిర అక్టోబర్ 10(సికె న్యూస్)ప్రతినిధి.** ఖమ్మం--నల్లగొండ--వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తమ్‌రెడ్డి విజయం తథ్యమని మధిర మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని సుజాత ధీమా వ్యక్తం చేశారు.శనివారం ఖమ్మంలోని ఎస్ఆర్ కన్వెన్షన్‌లో జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశానికి మధిర నుంచి కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తమ్‌రెడ్డిని మధిర మున్సిపల్ చైర్‌పర్సన్ సుజాత, మండల పట్టణ అధ్యక్షులు పారుపల్లి విజయ్ కుమార్, తలుపుల వెంకటేశ్వర్లు, కౌన్సిలర్ల యన్నం కోటేశ్వరరావు, బెజ్జం రాజు కాంగ్రెస్ జిల్లా నాయకులు కర్నాటి రామారావు, మండల నాయకులు సామినేని రామనాథం, సూర్యదేవర కోటేశ్వరరావు, దోర్నాల వెంకట రవి తదితరులు మర్యాదపూర్వకంగా కలిసి ముందస్తు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా చైర్‌పర్సన్ సుజాత మాట్లాడుతూ,పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిని తొలి ప్రాధాన్య ఓటుతోనే భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు.ఇందుకోసం



పార్టీ శ్రేణులు సమష్టిగా కృషి చేయాలని కోరారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలను,యువత,ఉద్యోగుల కోసం పార్టీ చేపడుతున్న కార్యక్రమాలను పట్టభద్రులకు వివరించి మద్దతు కూడగట్టాలని సూచించారు.

# పరిశ్రమలకు నిరంతర విద్యుత్ బాగానే ఉంది..

- రైతుల పంటలకు కోతలెందుకు..?
- విద్యుత్ కోతలతో ఎండుతున్న వరి పంటలు..
- నష్టాల ఊబిలో అన్నదాతలు
- రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించాలి
- షాద్‌నగర్ బిజెపి నేత "పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి" డిమాండ్



**షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు సి కె న్యూస్ ప్రతినిధి అక్టోబర్ 10:** పరిశ్రమలకు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేస్తున్న ప్రభుత్వం.. దేశానికి అన్నం పెట్టే రైతుల వ్యవసాయానికి మాత్రం నాణ్యమైన విద్యుత్ అందించడంలో ఎందుకు ఇబ్బందులు ఎదురవుతున్నాయనే ప్రశ్నలు రైతుల నుంచి వ్యక్తమవుతున్నాయి. విద్యుత్ కోతల కారణంగా పంటలు ఎండిపోయే పరిస్థితి నెలకొంటే, అన్నదాతల కష్టాలను ఎవరు పట్టించుకుంటారనే ఆవేదన రైతుల్లో వ్యక్తమవుతోంది. ఒకవైపు పెట్టుబడుల భారం, మరోవైపు ప్రకృతి వైపరీత్యాలు, ఇంకోవైపు విద్యుత్ కోతలు రైతులను తీవ్ర ఆందోళనకు గురిచేస్తున్నాయి. షాద్‌నగర్ నియోజకవర్గంలోని నందిగామ మండలం నర్సప్పగూడ గ్రామంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను బీజేపీ రాష్ట్ర నాయకులు పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి స్థానికంగా పర్యటించి తెలుసుకున్నారు. గత వర్షాకాలంలో మొక్కజొన్న, పత్తి పంటలు దెబ్బతిని తీవ్రంగా నష్టపోయామని, ప్రస్తుతం విద్యుత్ కోతల కారణంగా వరి పంటలు సైతం ఎండిపోయే ప్రమాదం ఏర్పడిందని రైతులు ఆయనకు తమ గోడును వెళ్లబోసుకున్నారు. పంటల సాగు కోసం చేసిన పెట్టుబడులు కూడా తిరిగి వచ్చే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

రైతుల సమస్యలను తెలుసుకున్న పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి విద్యుత్ అధికారులతో మాట్లాడి సమస్యను తక్షణమే పరిష్కరించాలని కోరారు. వ్యవసాయానికి అవసరమైన విద్యుత్‌ను సక్రమంగా సరఫరా చేసి పంటలు ఎండిపోకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రైతులు అప్పులు చేసి పంటలు సాగు చేస్తే, కీలకమైన సమయంలో విద్యుత్ సరఫరాలో అంతరాయాలు ఏర్పడటం వారి ఆర్థిక పరిస్థితిని మరింత దిగజార్చే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. పరిశ్రమల ఉత్పత్తి ఎంత ముఖ్యమో.. రైతుల పంటలూ అంతే ముఖ్యం. పరిశ్రమలకు విద్యుత్ సరఫరా కొనసాగుతున్నప్పుడు వ్యవసాయ రంగానికి కూడా తగిన ప్రాధాన్యం ఇచ్చి, రైతులకు నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్ అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందనే అంశాన్ని ఆయన ప్రస్తావించారు. రైతుల పంటలు చేతికొచ్చే కీలక సమయంలో విద్యుత్ సమస్యలు తలెత్తకుండా అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలని కోరారు. షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కూడా ఈ సమస్యపై స్పందించి, విద్యుత్ సరఫరా పరిస్థితిని సమీక్షించి రైతుల పంటలను కాపాడేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

అన్నదాతకు భరోసా ఇవ్వాల్సిన సమయంలో విద్యుత్ కోతలు మరింత భారంగా మారుతున్నాయని, రైతుల సమస్యను ప్రభుత్వం అత్యవసరంగా పరిగణించి పరిష్కరించాలని స్థానిక రైతులు కోరుతున్నారు.

ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వడ్ల అరవింద్ చారి, కోడిచర్ల శ్రీనివాస్, ఉపసర్పంచ్ అప్పల సిద్ధయ్య, ఎంకిరాల నరసింహ గౌడ్, బి. లక్ష్మణ్ గౌడ్, నక్కల అశోక్, బి. వెంకటేష్, నీరటి మహేందర్, మంగలి లక్ష్మణ్, అంజయ్య, రాములు, లింగం, బాలరాజ్, శ్రీశైలం, కృష్ణమోహన్ గుప్తా, జంగయ్య, లక్ష్మయ్య తదితరులు, స్థానిక రైతులు పాల్గొన్నారు..

## బతుకునీయవే బతుకమ్మ.. సిరులు నింపవే గౌరమ్మ

- ప్రకృతితో అనుబంధానికి ప్రత్యేక బతుకమ్మ
- ఆడపడుచులందరికీ బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు
- భారతీయ జనతా పార్టీ కొత్తూరు మండల్ యువ మోర్చా మండల్ ప్రధాన కార్యదర్శి సంగెం శివకుమార్



**షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు సి కె న్యూస్ ప్రతినిధి అక్టోబర్ 10 :** రంగారెడ్డి జిల్లా షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు మండల్ పెంజర్లలలో తెలంగాణ సంస్కృతి విలక్షణమైనది. ప్రజలు జరుపుకొనే పండుగల్లో 'బతుకమ్మ' ప్రత్యేకమైనది. బతుకమ్మ తెలంగాణ సంస్కృతి,సంప్రదాయాలకు ప్రతీక. ప్రకృతిని ఆరాధిస్తూ, పూజిస్తూ తెలంగాణ సాంస్కృతిక అస్తిత్వాన్ని ప్రపంచానికి చాటిచెప్పే పండుగ బతుకమ్మ అని సంగం శివకుమార్ అన్నారు. ముందుగా ఆడపడుచులందరికీ బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..గత పదేళ్లుగా అధికారికంగా బతుకమ్మ పండుగను నిర్వహించి మహిళలకు ఎంతో గౌరవాన్ని కల్పించిన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఆదివారం ఎంగిలిపువ్వు బతుకమ్మతో ప్రారంభమయ్యే బతుకమ్మ ఉత్సవాలను తెలంగాణ ఆడపడుచులు తొమ్మిదిరోజుల పాటు ప్రశాంత వాతావరణంలో ఘనంగా,జరుపుకోవాలన్నారు. మహిళలు ఇష్టంగా పూజించే గౌరమ్మ అందరికీ ఆరోగ్యాన్ని ఐష్టైశ్వర్యాలను ప్రసాదించాలని కోరుతూ మహిళలందరికీ శుభాకాంక్షలు ఆయన తెలిపారు.

## గర్భిణులు, చిన్నారులకు టీకా రక్షణ.

**తిరుమలాపురంలో సర్పంచ్ చాపలమడుగు వీరబాబు చొరవ.**



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** చింతకాని మండలం తిరుమలాపురం గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో గర్భిణులు, చిన్నారులకు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు చొరవతో, ఏఎన్ఎం భానోత్ రాజ్యం పర్యవేక్షణలో కార్యక్రమం జరిగింది.

ఈ సందర్భంగా సర్పంచ్ వీరబాబు మాట్లాడుతూ, గర్భిణులు, చిన్నారులు నిర్ణీత సమయంలో టీకాలు వేయించుకుని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణకు గ్రామ పంచాయతీ ఎల్లప్పుడూ కృషి చేస్తుందని తెలిపారు.లి

ఏఎన్ఎం భానోత్ రాజ్యం మాట్లాడుతూ, నర్సులు తల్లిలాంటి ఆప్యాయతతో రోగులకు నిరంతరం వైద్య సేవలు అందిస్తారని పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణకు అంకితభావంతో సేవలందిస్తున్న రాజ్యంను సర్పంచ్ వీరబాబు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు చాపలమడుగు రాణి, వెంకమ్మ, అంజమ్మ, నాగరాణి, రమణ, తేజవత్ నరసింహారావు ,గోగుల ప్రసాద్, చాపలమడుగు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## కన్నీళ్లు పెట్టుకుంటున్న సిద్దాపూర్ డంపింగ్ యార్డ్ కు కనికరించని ప్రభుత్వము

- జేఏసీ ఆధ్వర్యంలో ఏడో రోజుకు చేరిన రిలే నిరాహార దీక్షలు.. మా గోడు వినేదెవరు?
- డంపింగ్ యార్డ్ పోరాట వ్యతిరేక పోరాట కమిటీ జేఏసీ చైర్మన్ రాంబాల్ నాయక్ ధ్వజం



**షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు సి కె న్యూస్ ప్రతినిధి అక్టోబర్ 10 :** రంగారెడ్డి జిల్లా షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు మండలం పరిధిలోని సిద్దాపూర్ డంపింగ్ యార్డ్‌కు వ్యతిరేకంగా సిద్దాపూర్ జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు ఏడో రోజుకు చేరుకున్నాయి. జీవో 641 రద్దు చేయాలని, డంపింగ్ యార్డ్ ప్రతిపాదనను విరమించుకోవాలని డిమాండ్ చేస్తూ జేఏసీ ఇప్పటికే పలు దఫాలుగా నిరసన కార్యక్రమాలు నిర్వహించింది. చలో కలెక్టరేట్, చలో ఎమ్మార్వో కార్యాలయం, చలో ఆర్డీఓ కార్యాలయం కార్యక్రమాలతో పాటు మంత్రులను కలిసి వినతులు సమర్పించింది. జాతీయ ఎస్టీ కమిషన్ దృష్టికి కూడా సమస్యను తీసుకెళ్లింది. అయినప్పటికీ ప్రభుత్వం నుంచి స్పష్టమైన నిర్ణయం వెలువడకపోవడంపై జేఏసీ నాయకులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఏడు రోజులుగా దీక్షలు చేస్తున్నా ప్రభుత్వంలో చలనం లేదాప్రజల గోడు వినేవారే లేరా? సిద్దాపూర్‌తో పాటు పరిసర 30 గ్రామాలు, తండాల భవిష్యత్తుపై ఆందోళన వ్యక్తమవుతున్న నేపథ్యంలో స్థానిక ఎమ్మెల్యే వెంటనే స్పందించి సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని జేఏసీ డిమాండ్ చేసింది. జిల్లా అధికారులు దీక్షా శిబిరాన్ని సందర్శించి ప్రజల అభ్యంతరాలను స్వయంగా తెలుసుకోవాలని, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు ఉద్యమానికి మద్దతుగా నిలిచి పరిష్కారానికి చొరవ చూపాలని కోరింది.

ఇది రాజకీయాలకు సంబంధించిన పోరాటం కాదని, ప్రజల భవిష్యత్తును కాపాడుకునేందుకు జేఏసీ ఆధ్వర్యంలో సాగుతున్న ఉద్యమమని జేఏసీ చైర్మన్ రాంబాల్ నాయక్ స్పష్టం చేశారు. లిప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి జీవో 641 రద్దుపై స్పష్టమైన నిర్ణయం ప్రకటించాలి. లేనిపక్షంలో జేఏసీ ఆధ్వర్యంలో ప్రజాస్వామ్యబద్ధంగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తాంఅని జేఏసీ నాయకులు రాజేందర్ రెడ్డి,బిచ్యా నాయక్, నరేందర్ రెడ్డి తెలిపారు.,రైతులు, మహిళలు, యువకులు, ప్రజాస్వామికవాదులు పెద్దఎత్తున దీక్షా శిబిరానికి తరలివచ్చి సిద్దాపూర్ పరిరక్షణ ఉద్యమానికి మద్దతు తెలపాలని జేఏసీ పిలుపునిచ్చింది. ఈ దిక్షలో పాల్గొన్నవారు నరేందర్ రెడ్డి వేణు, వంశీచారీ, గోవర్ధన్ చారీ,భారత్,పవన్, నజీర్, మల్లేష్, మహేష్, చరణ్,ప్రశాంత్, లాల్ సింగ్, సంఘీభావం తెలిపిన వారు,జేఏసీ చైర్మన్ రాంబాల్ నాయక్, సిద్దాపూర్ సర్పంచ్ బసు నాయక్,నరేందర్ రెడ్డి, బిచ్యా నాయక్, రాజప్ప,భారీ ఎత్తున్న మహిళలు తరలివచ్చి తదితరులు సంఘీభావం తెలిపే దీక్షకు మద్దతు తెలిపారు.

## శ్రీనిధి డిగ్రీ కళాశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు



**మధిర అక్టోబర్ 10(సికె న్యూస్)ప్రతినిధి.** మధిర శ్రీనిధి డిగ్రీ కళాశాల, మధిరలో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకొని కళాశాలలో విద్యార్థినులు ఉత్సాహంగా బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్నారు. రంగురంగుల పూలతో బతుకమ్మలను అలంకరించి, సంప్రదాయబద్ధంగా వేడుకలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమాన్ని శ్రీనిధి విద్యాసంస్థల చైర్మన్ వై. అనిల్ కుమార్ నెహ్రూ, సెక్రటరీడ కరస్పాండెంట్ ఈది కనక తారా అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు బతుకమ్మ పండుగ విశిష్టతను, తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను వివరించారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో సాంస్కృతిక విలువలు, ఐకమత్య భావన పెంపొందుతాయని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ టి రమేష్, అధ్యాపకులు,విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

## ఖమ్మం జిల్లా నూతన సా+ఖీ సెక్రటరీగా వై. చిన్ని ఎంపిక అయిన సందర్భంగా అభినందనలు తెలిపిన మధిర స్విమ్మర్స్



**మధిర అక్టోబర్ 10(సికె న్యూస్)ప్రతినిధి.** మధిర స్విమ్మర్స్ అసోసియేషన్ సభ్యులు వై చిన్ని ఎస్. జి .ఎఫ్ నూతన సెక్రటరీగా నియమించబడిన సందర్భంగా జిల్లా స్కూల్ విద్యార్థులను రాష్ట్రస్థాయి జాతీయస్థాయిలో( మెడల్స్) గుర్తింపు తెచ్చే విధంగా సేవలందిస్తారని మధిర స్విమ్మర్స్ సభ్యులైన చిన్ని గారు జిల్లా సెక్రటరీ గా నియమించడం వారి స్కూలు విద్యార్థుల మీద వారికి ఉన్న శ్రద్ధ మరియు జిల్లా విద్యార్థులను జాతీయస్థాయిలో రాష్ట్రస్థాయిలో పేరు ప్రఖ్యాతులు తీసుకురావడంలో ప్రముఖ పాత్ర పోషిస్తారని అసోసియేషన్ అధ్యక్షులు జంగా నరసింహారెడ్డి మరియు సభ్యులు కొనియాడారుఌమధిర మండలం దెందుకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (గ్రానూ) వ్యాయామ ఉపాధ్యాయులు గా వై చిన్ని (గ్రాణ) పనిచేస్తున్నారు

మధిర స్విమ్మింగ్ అసోసియేషన్ సభ్యులు వై. చిన్ని కి ఈ సందర్భంగా మధిర స్విమ్మింగ్ అసోసియేషన్ అధ్యక్షులు మరియు సభ్యులు శుభాకాంక్షలు తెలియజేశారు

## మధిర నూతన బస్టాండ్ నిర్మాణ పనులను పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు

- భట్టి విక్రమార్క కృషితో రూ.10 కోట్లతో కొనసాగుతున్న నిర్మాణ పనులు
- నాణ్యతా ప్రమాణాలతో ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని సూచన



**మధిర అక్టోబర్ 10(సికె న్యూస్)ప్రతినిధి.** మధిర పట్టణంలో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక మరియు విద్యుత్ శాఖల మంత్రి మల్లు భట్టి విక్రమార్క లి కృషితో రూ. 10 కోట్ల నిధులతోలి చేపట్టిన నూతన బస్టాండ్ సముదాయం నిర్మాణ పనులను మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పారుపల్లి విజయకుమార్, మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తలుపుల వెంకటేశ్వర్లు పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించి, బస్టాండ్ నిర్మాణాన్ని నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా చేపట్టాలని, ప్రయాణికులకు అవసరమైన అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉండేలా పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టర్లకు సూచించారు.

భట్టి విక్రమార్క కృషితో అభివృద్ధి బాటలో మధిర పట్టణ ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించే లక్ష్యంతో నిర్మిస్తున్న నూతన బస్టాండ్ సముదాయం పట్టణ అభివృద్ధిలో కీలకంగా నిలవనుంది. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మధిర అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ అవసరమైన నిధులు సమకూర్చడం పట్ల కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. నూతన బస్టాండ్ నిర్మాణం పూర్తయితే ప్రయాణికులకు మరింత సౌకర్యవంతమైన సేవలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు.

ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బోడిపూడి రేవతి, సర్పంచ్ సంపసాల రామకృష్ణ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్, ఐఎన్‌టీయూసీ జిల్లా నాయకుడు కోరంపల్లి చంటి, కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ జహంగీర్, బండారు నరసింహారావు, మైలవరపు చక్రి, షేక్ జాకీర్ హుస్సేన్, నాగబోయిన రామారావు, గొల్లమందల శీను, దర్శి కిరణ్, ఆత్మ కమిటీ డైరెక్టర్ మైలవరపు లక్ష్మి స్వాతి, అద్దంకి మంజీరా, దూదేకుల జానీలి తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ ఆట,పాట కేంద్రాల్లో సౌకర్యాలు ఏర్పాటు చేయాలి



- మహిళలకు ఇబ్బందులు లేకుండా ఘాట్లు సిద్ధం చేయాలి
- మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత
- ఇల్లెందులపాడులో బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న చైర్పర్సన్

**మధిరఅక్టోబర్ 10 (సికె న్యూస్)ప్రతినిధి.** మధిర తెలంగాణ సాంస్కృతిక వైభవానికి ప్రతీక అయిన బతుకమ్మ సంబరాలు మధిర మున్సిపాలిటీలో వైభవంగా ప్రారంభమయ్యాయి. శనివారం ఇల్లందులపాడులో మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత సంప్రదాయబద్ధంగా వెంపలి చెట్టును నాటి,పసుపు-కుంకుమలతో ప్రత్యేక పూజలు నిర్వహించడం ద్వారా ఈ వేడుకలకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఇల్లందులపాడులో జరిగిన ప్రారంభ వేడుకల్లో చైర్ పర్సన్ సుజాత మాట్లాడుతూ,వెంపలి చెట్టు ప్రాముఖ్యతను వివరించారు. పురాణాల ప్రకారం రాక్షస సంహారం అనంతరం ఏర్పడిన బూడిద నుంచి పసుపు రంగు గౌరమ్మతో పాటు ఈ వెంపలి చెట్టు ఉద్భవించిందని భక్తుల ప్రగాఢ విశ్వాసమని తెలిపారు. అందుకే ఈ చెట్టును సాక్షాత్తు గౌరీదేవి స్వరూపంగా భావించి పూజిస్తామని ఆమె పేర్కొన్నారు.

### మహిళలకు అసౌకర్యం కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు

మధిర పట్టణంలో మహిళలు బతుకమ్మ ఆడే ప్రాంతాలను మున్సిపల్ అధికారులు తక్షణమే పరిశీలించాలని ఆమె ఆదేశించారు. మహిళలకు ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ప్రధానంగా ఆయా కేంద్రాల్లో పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచడంతో పాటు,అంతరాయం లేకుండా విద్యుత్ సౌకర్యం కల్పించాలని సూచించారు.

### నిమజ్జన ఘాట్లను సిద్ధం చేయాలి

బతుకమ్మ నిమజ్జన ఘాట్లను పూర్తిగా సిద్ధం చేయాలని,ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేదా ప్రమాదాలు చోటుచేసుకోకుండా ముందస్తు భద్రతా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. నిమజ్జన వేడుకలు ముగిసే వరకు ప్రత్యేక సిబ్బందిని పర్యవేక్షణలో ఉంచాలని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక మహిళలు పాల్గొన్నారు.

## జవహర్ నగర్ గీతాంజలి పాఠశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

**కరెస్పాండెంట్ రెడ్డి శెట్టి నాగరాణి. ప్రధానోపాధ్యాయురాలు కృష్ణవేణి ఆధ్వర్యంలో అంబరానంటిన సంబరాలు**

**సీకే న్యూస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ రంజిత్**

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జవహర్ నగర్ గీతాంజలి పాఠశాల నందు బతుకమ్మ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక అయిన బతుకమ్మ పండుగను పురస్కరించుకొని ప్రధానోపాధ్యాయురాలు కృష్ణవేణి మేడం ఆధ్వర్యంలో పాఠశాల యాజమాన్యం ఈ వేడుకలు అత్యంత వైభవంగా ఏర్పాటు చేశారు చిన్నారులు పట్టు పరికిణీలు సాంప్రదాయ దుస్తులతో మెరిసిపోయారు తంగేడు గునుగు బంతిపూల తో రంగురంగుల బతుకమ్మలను అందంగా పేర్చారు బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలంటూ పాటలు పాడుతూ డీజే సప్పుల మధ్య ఆడి పాడారు దీంతో పాఠశాల ప్రాంగణం అంతా పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది ఈ సంబరాల్లో విద్యార్థినిలు తో పాటు ఉపాధ్యాయులు కూడా ఉత్సాహంగా పాల్గొన్నారు పిల్లలతో కలిసి బతుకమ్మ చుట్టు చేరి ఆటలాడుతూ పాటలు పాడుతూ సంతోషంగా గడిపారు గురు శిష్యుల మధ్య ఆత్మీయత అనుబంధాన్ని చాటుతూ చిన్నారులు సంస్కృతిక సాంప్రదాయాలపై మమకారం పెంపొందించారు ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ రెడ్డిశెట్టి నాగరాణి,ప్రధానోపాధ్యాయురాలుకృష్ణవేణి,ఉపాధ్యాయుని ఉపాధ్యాయురాలు విద్యార్థులు పాల్గొన్నారు



# జంతర్ మంతర్ నిరసన కారులపై లాఠీచార్జి, అక్రమ అరెస్టులు అప్రజాస్వామికం

- సిపిఐ(ఎం.ఎల్) చంద్రపుల్లారెడ్డి పార్టీ కేంద్ర కమిటీ కార్యదర్శి షేక్ షావలి



**సి కె న్యూస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ రంజిత్ :** సిఇసి జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద మరియు దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో విధ్యార్థి, యువత, వామపక్ష, సిజేపి సంస్థల ఆధ్వర్యంలో జరిగిన నిరసన కారులపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పారా మిలిటరీ, పోలీసు బలగాలు జరిపిన లాఠీచార్జి, అక్రమ అరెస్టులు అప్రజాస్వామికం, అమానుషం అని సిపిఐ(ఎం.ఎల్) చంద్రపుల్లారెడ్డి పార్టీ కేంద్ర కమిటీ కార్యదర్శి షేక్ షావలి తీవ్రంగా ఖండించారు. 2026, అక్టోబర్-10, శనివారం రోజు ఎస్ఐఆర్ ను రద్దుచేయాలని, 13 కోట్ల ఓట్లను తొలగించడాన్ని, అందులోను ముఖ్యంగా ఆదివాసి, దళిత, క్రిష్టియన్, ముస్లీం ఇతర మైనారిటీ వర్గాల ప్రజల ఓట్లను తొలగించడాన్ని తీవ్రంగా నిరసిస్తూ శాంతియుతంగా నిరసన తెలుపబానికి ఢిల్లీకి చేరుకుంటున్న మహిళ, విధ్యార్థి, యువత పట్ల కేంద్రంలోని బీజేపీ మనువాద నరేంద్రమోదీ ప్రభుత్వ పోలీసులు అనుసరించిన వైఖరి రాజ్యాంగ బద్దమైన ఆర్టికల్ 19కి వ్యతిరేకం అని మండిపడ్డారు. ఉత్తరాఖండ్, పంజాబ్, ఉత్తరప్రదేశ్, మణిపూర్, గోవా రాష్ట్రాలలో ప్రభుత్వ అసెంబ్లీ పాలన గడువు 2027, మార్చినెల నాటికి పూర్తి కావస్తున్నదని, ఏప్రిల్ నాటికి తిరిగి ఎన్నికలు జరుగోబోతున్న క్రమంలో ఓట్ చోరి ప్రభావం, పై ఐదు రాష్ట్రాలలో కూడ ఉండవచ్చు అనేది విపక్షాల ఆందోళన న్యాయమైనదని అన్నారు. ఈ ఏడాది ఎప్రిల్, మే నెలలో అస్సాం, తమిళనాడు, కేరళ, పశ్చిమ బెంగాల్, పుదుచ్చేరి ఎన్నికల ఫలితాలు విపక్షాలకు పెద్ద గుణపాఠాలు అందించాయని పేర్కొన్నారు. రాజ్యాంగ బద్దంగా నడుచుకోవాల్సిన పాలకులు, అందుకు విరుద్ధంగా వ్యవహారిస్తూ, ప్రజాస్వామిక వ్యవస్థలను ధ్వంసం చేయడం దుర్మార్గమని అన్నారు. వారి రాజ్యాంగ వ్యతిరేక విధానాలను ప్రశ్నించి, పోరాడే శక్తులను మ్యాగీ నక్సలైట్లు, తీవ్రవాదులు, పాకిస్థాన్ ఏజేంట్లు, తుకుడే తుకుడే గ్యాంగులుగా చిత్రికరించి, వారిపై పెద్ద ఎత్తున పౌరరక్షణ దళాల పేరిట ఆర్ఎస్ఎస్, భజరంగ్ దళ్ లాంటి మతోన్మాద ప్రవేట్ అల్లరిమూకలచే బెదిరింపులు, హింసాత్మక చర్యలకు పాల్పపడేలా కేంద్ర ప్రభుత్వం ప్రోత్సహించడాన్ని ప్రజలు, ప్రజాస్వామిక వాదులు తీవ్రంగా ఖండించాలని కోరారు. ఎన్నికల వ్యవస్థ యొక్క స్వతంత్రతను దెబ్బతీసిన జ్ఞానేష్ కుమార్ చేత రాజీనామా చేయించి, ఎస్ఐఆర్ ను రద్దుచేయాలని బీజేపీ నరేంద్రమోదీ ప్రభంత్వాన్ని షేక్ షావలి శనివారం రోజు పంపిన పత్రిక ప్రకటనలో డిమాండ్ చేశారు.

## ఆదరణ ఫెలోషిప్ మినిస్ట్రీస్ అధికారిక కమిటీ ఏర్పాటు



**సి కే న్యూస్ :** తల్లాడ నారాయణపురంలోని ఏసుక్రీస్తు ప్రార్ధన మందిరం ఆవరణలో ఆదరణ ఫెలోషిప్ మినిస్ట్రీస్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మినిస్ట్రీస్ భవిష్యత్తు కార్యాచరణ, విధివిధానాలు, చేపట్టబోయే ఆధ్యాత్మిక కార్యక్రమాలపై సభ్యులు విస్తృతంగా చర్చించారు. భవిష్యత్తులో నిర్వహించనున్న కార్యక్రమాలను సమన్వయంతో ముందుకు తీసుకెళ్లడం, మినిస్ట్రీస్ లక్ష్యాలకు అనుగుణంగా సేవా కార్యక్రమాలను నిర్వహించడం వంటి పలు అంశాలపై చర్చించి, ఆదరణ ఫెలోషిప్ మినిస్ట్రీస్ అధికారిక కమిటీని ఏర్పాటు చేసుకున్నారు. ఈ సమావేశంలో కమిటీ సభ్యులు పాల్గొని, భవిష్యత్తులో చేపట్టబోయే కార్యక్రమాల విజయవంతమైన నిర్వహణకు తమ వంతు సహకారం అందించాలని నిర్ణయించారు.

## పొద్దుటూరు గ్రామం అంగన్వాడి కేంద్రం 2లో బతుకమ్మ సంబరాలు.



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే శ్రీ శరన్నవ రాత్రి బతుకమ్మ పండుగ సంబరాలను ప్రొద్దుటూరు గ్రామంలోని అంగన్వాడీ టు కేంద్రంలో చిన్నారుల ఆట పాటలతో రంగురంగుల పూలతో సంప్రదాయబద్ధంగా ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ శ్రీమతి ఉమా ఆయా హైమావతి చిన్నారుల తల్లిదండ్రులు చిన్నారులు పాల్గొన్నారు

# మధిర మండల అభివృద్ధికి మరో ముందడుగు!

- రూ.10.50 కోట్లతో ఏడు రోడ్లకు ప్రభుత్వ అనుమతులు
- భట్టి విక్రమార్క కృషితో గ్రామీణ రహదారుల అభివృద్ధికి పెద్దపీట



**మధిర:** మధిర నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తూ, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యతనిస్తున్న ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క గారి కృషితో మధిర మండలంలో మరో కీలక అభివృద్ధి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. మడుపల్లి పరిధిలోని ఏడు రోడ్ల పనులకు రూ.10.50 కోట్ల అంచనా వ్యయంతో ప్రభుత్వం పరిపాలనా అనుమతులు మంజూరు చేసింది. ఈ సందర్భంగా ఈరోజు మధిర పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పారుపల్లి విజయకుమార్, మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తలుపుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. మధిర నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క గారు నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో అనేక ప్రాంతాలకు ఆదర్శంగా నిలిచేలా మధిర నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇస్తున్నారని, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో రహదారుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేక దృష్టి సారిస్తున్నారని పేర్కొన్నారు. మండలంలోని గ్రామాలకు మెరుగైన రహదారి సౌకర్యాలు కల్పిస్తూ, రైతులు, విద్యార్థులు, ప్రజల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చర్యలు చేపడుతున్నారని తెలిపారు.

**మడుపల్లి పరిధిలో మంజూరైన ఏడు రోడ్ల వివరాలు:**

1. దేశినేనిపాలెం పంచాయతీరాజ్ రోడ్డు నుంచి కేవిల్ రావు రోడ్డు వరకు బీటీ రోడ్డు -- 1.1 కి.మీ., రూ.2 కోట్లు.
2. అల్లినగరం రోడ్డు నుంచి తాళ్లూరు అల్లినగరం రోడ్డు వరకు బీటీ రోడ్డు -- 2 కి.మీ., రూ.3.75 కోట్లు.
3. ఎర్రచెరువు నుంచి ఎన్ఎస్పీ కాలువ వరకు గ్రావెల్ రోడ్డు -- 1.6 కి.మీ., రూ.90 లక్షలు.
4. దేశినేనిపాలెం పంచాయతీరాజ్ రోడ్డు నుంచి పొలాల వరకు గ్రావెల్ రోడ్డు -- 1 కి.మీ., రూ.65 లక్షలు.
5. అల్లినగరం రోడ్డు నుంచి పొలాల వరకు గ్రావెల్ రోడ్డు -- 1 కి.మీ., రూ.70 లక్షలు.
6. అల్లినగరం రోడ్డు నుంచి మడుపల్లి--తాళ్లూరు రోడ్డు వరకు గ్రావెల్ రోడ్డు -- 1.8 కి.మీ., రూ.1.50 కోట్లు.
7. బీసీ కాలనీ నుంచి కేవల్ రావు రోడ్డు వరకు గ్రావెల్ రోడ్డు -- 1.7 కి.మీ., రూ.1 కోటి.

ఈ రోడ్ల నిర్మాణంతో గ్రామీణ ప్రాంతాల్లో రవాణా సౌకర్యాలు మెరుగుపడటమే కాకుండా, వ్యవసాయ రంగానికి, స్థానిక ప్రజల దైనందిన ప్రయాణాలకు ఎంతో ప్రయోజనం చేకూరనుందని వారు తెలిపారు. మధిర నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలనే సంకల్పంతో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క గారు ముందుకు సాగుతున్నారని, గ్రామాల అభివృద్ధి నుంచి పట్టణ మౌలిక సదుపాయాల వరకు ప్రతి అంశంపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని అన్నారు. మధిర అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తూ, గ్రామీణ ప్రాంతాలకు రహదారి సౌకర్యాలు కల్పించేందుకు నిధులు మంజూరు చేయిస్తున్న ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క గారికి ఈ సందర్భంగా వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మధిర మున్సిపాలిటీ చైర్మన్ సామినేని సుజాత, వైస్ చైర్మన్ కోనాధని కుమార్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్ శీలం నర్సిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు రంగా శీను, సామినేని రామనాథం, మోదుగు బాబు, తన్నీరు రామకృష్ణ, జాకీర్ హుస్సేన్ మొదలగువారు పాల్గొన్నారు

# వరిగుంతం పంచాయతీలో నిధుల లెక్కలపై రగడ!

- మొరం పనుల ఖర్చు రూ.1.25 లక్షలు దాటిందా?
- 65--70 ట్రిప్పుల మొరానికి ఇంత ఖర్చా?
- పంచాయతీ లెక్కలపై కాంగ్రెస్ నాయకుల ప్రశ్నలు
- ప్రజావాణిలో ఫిర్యాదుకు సిద్ధం.. విచారణకు డిమాండ్!




**సి.కె. న్యూస్ । మెదక్ జిల్లా । కొల్చారం, అక్టోబర్ 10:** కొల్చారం: గ్రామాభివృద్ధి కోసం వినియోగించాల్సిన పంచాయతీ నిధుల ఖర్చులపై మెదక్ జిల్లా కొల్చారం మండలం వరిగుంతం గ్రామంలో వివాదం నెలకొంది. గ్రామంలో చేపట్టిన మొరం పనులకు సంబంధించి ఖర్చుల వివరాలపై కాంగ్రెస్ నాయకులు పలు అనుమానాలు వ్యక్తం చేశారు. తక్కువ పరిమాణంలో మొరం వినియోగించిన పనులకు రూ.1.25 లక్షలకు పైగా నిధులు డ్రా చేసినట్లు ఆరోపిస్తూ, పూర్తి స్థాయి విచారణ జరపాలని డిమాండ్ చేశారు.

### మొరం పనులపై అనుమానాలెందుకు?

వరిగుంతం గ్రామంలోని పైతర స్వామి ఇంటి నుంచి ప్రభుత్వ ఉన్నత పాఠశాల వరకు చేపట్టిన మొరం పనుల్లో సుమారు 65 నుంచి 70 ట్రిప్పుల మొరం మాత్రమే వినియోగించినట్లు మాజీ ఉపసర్పంచ్ జంగారి విజయ్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు ముత్యం గారి గోవర్ధన్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జోగిపేట విటల్ గౌడ్, మాజీ ఎంపీటీసీ తుడుము రామకృష్ణ పేర్కొన్నారు. అయితే, ఈ పనులకు సంబంధించి రూ.1,25,454 డ్రా చేసినట్లు వారు ఆరోపించారు. పనుల పరిమాణానికి, ఖర్చుల వివరాలకు మధ్య వ్యత్యాసం ఉందా అనే అంశంపై అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన జరపాలని కోరారు.

### గ్రామసభలో ప్రశ్నలు.. సమాధానాలపై అసంతృప్తి!

పంచాయతీ నిధుల ఖర్చుల వివరాలను గ్రామసభలో ప్రశ్నించినప్పటికీ సరైన వివరణ లభించలేదని కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు. ప్రజాధనం వినియోగంలో పారదర్శకత ఉండాలని, ప్రతి పనికి సంబంధించిన బిల్లులు, కొలతల వివరాలు, చెల్లింపుల రికార్డులను ప్రజలకు అందుబాటులో ఉంచాలని పేర్కొన్నారు.

### ప్రజావాణిలో ఫిర్యాదు చేయనున్న నాయకులు

ఈ వ్యవహారంపై సోమవారం ప్రజావాణిలో ఫిర్యాదు చేయనున్నట్లు కాంగ్రెస్ నాయకులు వెల్లడించారు. పంచాయతీ నిధుల వినియోగంపై అధికారులు సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని కోరారు.

### బాధ్యులపై చర్యలు తీసుకోవాలి

మొరం పనులకు సంబంధించి నిధుల విడుదల, బిల్లుల చెల్లింపులు, పనుల కొలతలను అధికారులు పరిశీలించాలని నాయకులు డిమాండ్ చేశారు. విచారణలో నిధుల దుర్వినియోగం జరిగినట్లు తేలితే బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ ఆరోపణలపై సంబంధిత అధికారుల చర్యలు తీసుకోవాలని. గ్రామ ప్రజలు కోరుతున్నారు

# గద్వాల జిల్లా కలను ఈ ప్రాంత ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన ఘనత కెసిఆర్ దే....

- జిల్లా ఆవిర్భావానికి పదేళ్లు పూర్తయిన సందర్భంగా జేఏసీ, ఉద్యమకారులను సన్మానించిన బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి
- బాసు హనుమంతు నాయుడు
- మాజీ మున్సిపల్ చైర్మన్ బీఎస్.కేశవ్
- రాష్ట్ర నాయకులు నాగర్ దొడ్డి వెంకట్రాములు గారు,కురవ విజయ్ కుమార్

**సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల :** ఈరోజు గద్వాల జిల్లా కేంద్రంలోని బీరెల్లి చౌరస్తా నందు ఎస్వీఎస్ బ్యాంక్వెట్ హాల్ లో తెలంగాణలో కొత్త జిల్లాల ఏర్పాటులో భాగంగా కేసీఆర్ జోగులాంబ గద్వాల జిల్లాను ఏర్పాటు చేసి పదేళు పూర్తయిన సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గద్వాల జిల్లా ఏర్పాట్లు పాల్గొన్న జేఏసీ, ఉద్యమకారులను బాసు హనుమంతు నాయుడు శాలువాతో ఘనంగా సత్కరించారు..... అంతక ముందు,ప్రాణాలు కోల్పోయిన ఉద్యమకారుల చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులు అర్పించి,రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు....

**ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....**

గద్వాల జిల్లాను ఏర్పాటు చేసి ప్రాంతీయ అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి,సంక్షేమం,మౌలిక వసతులను ప్రజలకు చేరువ చేసేందుకే కేసీఆర్ మహత్తర నిర్ణయం తీసుకున్నారని గుర్తుచేశారు. తెలంగాణలో అధికార వికేంద్రీకరణ, పాలనా సంస్కరణల ద్వారా ప్రజలకు ఒనగూరిన ప్రయోజనాలు.. వారి జీవితాల్లో వచ్చిన మార్పులను గుర్తుచేయాల్సిన గురుతర బాధ్యత మనందరిపై ఉన్నది' అని పేర్కొన్నారు...



గద్వాల జిల్లా కలను ఈ ప్రాంత ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన ఘనత కెసిఆర్ దే అని అన్నారు.గద్వాల జిల్లా సాధన కోసం జేఏసీలు,ఉద్యమకారులు చేసిన పోరాటం మరువలేనిది అని అన్నారు.. జేఏసీలు,ఉద్యమకారులు చేసిన పోరాటాన్ని చూసే కెసిఆర్ గారు గద్వాల జిల్లాను ఏర్పాటు చేశారని గుర్తు చేశారు.. కెసిఆర్ గద్వాల జిల్లాను ఏర్పాటు చేసి జిల్లా స్థాయిలో మౌలిక వసతులు కల్పించి అద్భుతమైన కలెక్టరేట్, ఎస్పీ ఆఫీస్, మెడికల్ నర్సింగ్ కళాశాలలు రూపదిద్దుకున్నాయని గుర్తు చేశారు...ఈ పదేండ్ల కాలంలో కెసిఆర్ గద్వాల జిల్లా అభివృద్ధికి వేసిన బాటలు నేటికీ చిరస్థాయిగా నిలిచిపోయాయని అని అన్నారు...

ఈ కార్యక్రమంలో జి.రాఘవేంద్ర రెడ్డి,అంగడి బసవరాజ్,కురవ పల్లయ్య,కౌన్సిలర్లు సంటెన్న,గువ్వల గోపాల్,నరసింహులు,మోహన్ యాదవ్,చిత్తరి కిరణ్,కమ్మరి రాము,కోటేష్,ఆతుకూరి రెహమాన్, చక్రిధర్ రెడ్డి,ప్రతాప్,బీచుపల్లి,యూసఫ్, శ్రీనివాస్ గౌడ్, వెంకటేష్ నాయుడు,లక్ష్మారెడ్డి,రఘు నాయుడు,తిమ్మప్ప గౌడ్,అక్బర్ భాష,మాలిక్,నరసింహులు, గోవిందు, అంజి, వెంకటేష్, రాము, మరియు పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, జేఏసీ ఉద్యమకారులు తదితరులు పాల్గొన్నారు....

# గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఆదేశాల మేరకు సీఎం సహాయ నిధి చెక్కు పంపిణీ

- పేద, ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు సీఎం సహాయ నిధి భరోసా



**సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల :** ఈరోజు గద్వాల జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు గట్టు మండలం సల్కాపురం గ్రామానికి చెందిన పెద్ద తిమ్మయ్య ం/శీ లక్ష్మయ్య ముఖ్యమంత్రి సహాయ నిధి (జవీ=ఖీ) ద్వారా మంజూరైన రూ.56,000/- విలువైన చెక్కును ఎమ్మెల్యే ఆదేశాలు మేరకు గట్టు మాజీ ఎంపీపీ జె.విజయ్ కుమార్ లబ్ధిదారునికి అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు తుమ్మలపల్లి రవి నాయుడు తారాపురం సర్పంచ్ తిమ్మప్ప తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రం 3 ప్రైమరీ స్కూల్ లోపోషకాహారాన్ని పంపిణీ.



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** చింతకాని మండలం ప్రొద్దుటూరు గ్రామంలో అంగన్వాడి త్రీ కేంద్రంలో విద్యను అభ్యసిస్తున్న ప్రీ స్కూల్ చిన్నారులకు మరియు గర్భిణీ బాలింతలకు దసరా సెలవులలో ఎనిమిది రోజులకు సరిపడే పౌష్టిక ఆహారాన్ని ౧౨= పోషకాహారాన్ని పంపిణీ చేస్తున్న గ్రామ వార్డు మెంబర్ శ్రీమతి తూములూరి పద్మావతి ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ శ్రీమతి సులోచన ఆయా అచ్చమ్మ ూూమీాజ కమిటీ సభ్యులు చిన్నారుల తల్లిదండ్రులు చిన్నారులు పాల్గొన్నారు

# బతుకమ్మ సంబరాల్లో పాల్గోన్న ఇల్లందుఎమ్మెల్యే కోరం కనకయ్య



**సి కె న్యూస్ ప్రతినిధి ఇల్లందు.** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకైన బతుకమ్మ పండుగ ఆడపడుచుల జీవితాల్లో ఆనందం, ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు నింపాలని ఆకాంక్షిస్తూ.టేకులపల్లి మండలం కోదండరామ స్వామి వారి దేవాలయం సంత సెంటర్లో, అదేవిధంగా గ్రామపంచాయతీ కార్యాలయంలి వద్ద ఏర్పాటు చేసిన బతుకమ్మ వేడుకల్లో పాల్గొని, ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆడపడుచులతో కలిసి బతుకమ్మ ఆడి పండుగ సంబరాల్లో ఉత్సాహంగా పాల్గొన్న ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య.

## గద్వాల ఆర్టీసీ డిపో ఎన్నికల్లో ఎంప్లాయిస్ యూనియన్ ఎమ్మెల్యే ని సన్మానించారు ..



సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల : ఈరోజు గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గద్వాల ఆర్టీసీ డిపోలో తెలంగాణ వర్కర్స్ యూనియన్ గెలుపొందిన గాల్ రెడ్డి (అధ్యక్షుడు), గిరిరాజ్ (కార్యదర్శి) ఎన్నికైన సందర్భంగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి ని మర్యాదపూర్వక కలిసి శాలువా కప్పి కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డిపో గౌరవ అధ్యక్షుడు, జిల్లా సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి, మాజీ జిల్లా గ్రంథాలయ చైర్మన్ రామన్ గౌడ్, మాజీ ఎంపీపీ విజయ్, మాజీ కౌన్సిలర్ శ్రీను ముదిరాజ్, నాయకులు, వంట భాస్కర్, ఆర్టీసీ యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గద్వాల నియోజకవర్గ ప్రజలందరికీ ఏంగిలి పూల బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు

- పద్మ వెంకటేశ్వర్ రెడ్డి
- మాజీ జడ్పీటీసీ
- బీ=ూ సీనియర్ నాయకురాలు




సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల :ప్రకృతిని ఆరాధిస్తూ... పూలను పూజిస్తూ... తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవానికి, మన సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను ప్రజలందరూ ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఆకాంక్షిస్తున్నాను.పూల పరిమళాలతో ప్రతి ఇల్లు సంతోషాలతో నిండాలి. ప్రతి కుటుంబంలో ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు వెల్లివిరియాలి అని కోరుకున్నారు

## తిరుమలాపురం గ్రామంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు.







సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.అక్టోబర్ 10 :చింతకాని మండల పరిధిలోని తిరుమలాపురం ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల ఆవరణలో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు హాజరై, మహిళలతో కలిసి ఎంగిలిపూల బతుకమ్మ ఆడుతూ సందడి చేశారు.

ఈ సందర్భంగా సర్పంచ్ వీరబాబు మాట్లాడుతూ.. గ్రామంలో పాడిపంటలు సమృద్ధిగా పండాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని, ఆడబిడ్డలు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అయిన బతుకమ్మ పండుగను అందరూ ఐకమత్యంతో జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు.మహిళలు, విద్యార్థులు బతుకమ్మ పాటలు పాడుతూ, ఆటపాటలతో ఉత్సాహంగా పాల్గొన్నారు. బాణసంచా కాల్చుతూ సంబరాలు చేసుకోవడంతో పాఠశాల ఆవరణ పండుగ శోభను సంతరించుకుంది.

ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు, ఉప సర్పంచ్ గోగుల నాగమణి, గోగుల నరసింహారావు, బండి సైదులు, బండి గోపీనాథ్, వర్షాకుమారి, గోగుల సతీష్, మైన చింతల రామకృష్ణ, సుహాసిని, సూరనకంటి నాగేశ్వరరావు, అరుణ, గోదా ప్రసాద్, దీపిక, మడిపల్లి సైదులు, మడిపల్లి రామకృష్ణ, మౌనిక, మరీదు మధు, గోగుల ప్రసాద్, మరీదు వెంకటేశ్వర్లు, చాపలమడుగు నరేష్, మరీదు శీను తదితరులు పాల్గొన్నారు.

# నాగులవంచ గడి సెంటర్‌లో ఘనంగా బతుకమ్మ వేడుకలు



తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా బతుకమ్మ సంబరాలు

సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి. నాగులవంచ గ్రామంలోని గడి సెంటర్‌లో తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. రంగురంగుల పూలతో అందంగా పేర్చిన బతుకమ్మల చుట్టూ మహిళలు సంప్రదాయ దుస్తులు ధరించి, బతుకమ్మ పాటలు పాడుతూ ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు.తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ప్రకృతిపై ప్రేమకు, పూల వైవిధ్యానికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ రాష్ట్ర సాంస్కృతిక వైభవాన్ని చాటిచెబుతుంది. తంగేడు, గునుగు, బంతి, చామంతి తదితర పూలతో బతుకమ్మలను పేర్చి, వాటి చుట్టూ వలయాకారంలో తిరుగుతూ పాటలు పాడటం తెలంగాణ ప్రత్యేకత. తరతరాలుగా కొనసాగుతున్న ఈ సంప్రదాయం మహిళల్లో ఐక్యతను, సోదరభావాన్ని పెంపొందిస్తూ పల్లెల్లో పండుగ శోభను నింపుతోంది.నాగులవంచ గడి సెంటర్‌లో బతుకమ్మ పాటలు, మహిళల సందడి మధ్య వేడుకలు పండుగ వాతావరణాన్ని సంతరించుకున్నాయి. తెలంగాణ అస్తిత్వానికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను సంప్రదాయబద్ధంగా నిర్వహిస్తూ మన సంస్కృతి, వారసత్వాన్ని భావితరాలకు అందించాల్సిన అవసరం ఉందని ఈ వేడుకలు చాటిచెప్పాయి. ఈ కార్యక్రమంలో గ్రామ మహిళలు, పెద్దలు, ప్రజలు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# ఈసం రామనాధం పార్ధీవ దేహానికి ఎమ్మెల్యే కోరం కనకయ్య నివాళి.

సి కె న్యూస్ ప్రతినిధి ఇల్ల:ఇల్లందు మండలం మామిడిగూడెం గ్రామ పంచాయితి వెంకటాపురం గ్రామం కు చెందిన ఈసం రామనాధం విధ్యుత్ ఘాతానికి గురై చికిత్స పొందుతూ ఈరోజు మరణించగా వారి పార్ధీవ దేహన్ని సందర్శించి పూలమాల వేసి నివాళి అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి, అండగా ఉంటానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఇల్లందు శాసన సభ్యులు కోరం కనకయ్య

వారి వెంట ఇల్లందు మార్కెట్ కమిటి చైర్మెన్ బానోత్ రాంబాబు

మామిడిగూడెం సర్పంచ్ ఈసం బాలక్రిష్ణ, గ్రామస్థులు తదితరులు ఉన్నారు.



# నేడు అంతర్ జాతీయ బాలికల దినోత్సవం,





**కిషోర బాలికలను సన్మానించిన,గ్రామ సర్పంచ్, అంగన్వాడి టీచర్,**

**ఆడపిల్లలను గౌరవిద్దాం వారి ప్రతిభను గుర్తిద్దాం**

**బతుకమ్మ పండుగ ఆడపిల్లల గౌరవానికి వేడుక**

అక్టోబర్ 11 సీ కే న్యూస్ చేగుంట :అంతర్జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా చేగుంట మండలం పోలంపల్లి గ్రామంలో ఏంగిలి పువ్వుల బతుకమ్మ వేడుకలను బేటీ బచావో బేటీ పడావో కార్యక్రమంతో అనుసంధానం చేసి నిర్వహించిన, గ్రామ సర్పంచ్ కొండి రాజ్యలక్ష్మి స్వామి,అంగన్వాడి టీచర్, సర్పంచ్ మాట్లాడుతూ, బతుకమ్మ తెలంగాణ సంస్కృతి, ఆడపడుచుల ఆత్మగౌరవం, ఐక్యతకు ప్రతీక. ఈ పండుగ అన్నారు, అంగన్ వాడి టీచర్ మాట్లాడుతూ అంతర్జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా గ్రామంలోని కిషోరా బాలికలను ఒకచోట చేరే ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ మ గ్రామంలోని ప్రతిభావంతులైన బాలికలను గుర్తించి, వారికి శాలువతో సత్కరించాం, మహిళలు విద్య, క్రీడలు, కళలు, సాంస్కృతిక కార్యక్రమాలు, నాయకత్వం తదితర రంగాల్లో ప్రతిభ కనబరిచిన బాలికలను గుర్తించాలి.అని అన్నారు, గ్రామ సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి మరియు ఇతర ప్రజాప్రతినిధులతో సమన్వయం చేసుకొని బాలికలకు సన్మాన కార్యక్రమం నిర్వహించాం,బాలికల విద్య, భద్రత, గౌరవం, సాధికారతపై మహిళలకు అవగాహన కల్పించాలని కోరుతూమన ఊరి ఆడపిల్లలను గౌరవిద్దాం వారి ప్రతిభను గుర్తిద్దాం వారి కలలకు అండగా నిలవాలని వారు తెలిపారు, ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొండి రాజ్యలక్ష్మి స్వామి, అంగన్ వాడి టీచర్ మమత, వార్డ్ సభ్యులు చౌదం స్వప్న నర్సింలు, యాట మౌనిక బాలకృష్ణ, కొండి కళమ్మ మల్లేష్, గరిగే మంజుల యాదగిరి, గ్రామ మహిళలు, ప్రజలు పాల్గొన్నారు,

# ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం...

**మానసిక ఆరోగ్యంపై అవగాహనతోనే ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణం**

సి కే న్యూస్ ఖమ్మం, అక్టోబర్ 10:మానసిక ఆరోగ్యంపై అవగాహన పెంపొందించుకోవడం ద్వారా మాత్రమే ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించగలమని పలువురు ప్రముఖులు పేర్కొన్నారు. ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం ఖమ్మం పట్టణంలోని డీపీఆర్సీ భవనంలో తాళ్లూరి లక్ష్మి అధ్యక్షతన ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎస్పీ రీజినల్ ఇంటెలిజెన్స్ అధికారి శ్రీరామోజు రమేష్, ఖమ్మం జైలు సూపరింటెండెంట్ సక్రు నాయక్, డాక్టర్ సతీష్ బాబు, క్లినికల్ సైకాలజిస్ట్ డాక్టర్ మంజుల, యూనివర్సిటీ పీజీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ గోపి, సైకాలజిస్ట్ ఏ. నాగరాజు, డాక్టర్ టి. సృజన్ కుమార్, డీసీపీఓ విష్ణు వందన, ఏపీఏఐ అధ్యక్షుడు ఈ. వెంకటేశ్వర్లు, బి స్వాతి ఇన్ఫినిటీ సీడీసీ,బి. పవన్ కళ్యాణ్ ఫిజియోథెరపిస్ట్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమ సమన్వయకర్తగా దాసరోజు శ్రీనివాస్ వ్యవహరించారు.




ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. శారీరక ఆరోగ్యంతోపాటు మానసిక ఆరోగ్యానికి కూడా సమాన ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. పని ఒత్తిడి, కుటుంబ సమస్యలు, ఆర్థిక ఇబ్బందులు, ఒంటరితనం వంటి అంశాలు వ్యక్తుల మానసిక స్థితిపై ప్రభావం చూపుతాయని తెలిపారు. జీవితంలో ఎదురయ్యే సవాళ్లను ధైర్యంగా ఎదుర్కోవడంతోపాటు ఒత్తిడిని అధిగమించేందుకు సరైన అవగాహన, ఆత్మవిశ్వాసం, కుటుంబ సభ్యుల సహకారం ఎంతో అవసరమని పేర్కొన్నారు.మానసిక సమస్యలను బలహీనతగా భావించకుండా.. బాధితుల మనసును అర్థం చేసుకోవాలి. మానసిక ఇబ్బందులతో బాధపడుతున్నవారిని విమర్శించడం, కించపరచడం కాకుండా వారికి భరోసా కల్పించాలని వక్తలు సూచించారు. కొన్నిసార్లు సానుభూతితో వినే ఒక మనసు, ఆప్యాయంగా పలకరించే ఒక మాట, అండగా నిలిచే ఒక చేయి ఒక వ్యక్తి జీవితంలో ఎంతో మార్పును తీసుకురాగలవని వివరించారు.మానసిక ఆరోగ్యంపై సమాజంలో ఉన్న అపోహలను తొలగించి, బాధితుల పట్ల గౌరవం, సానుభూతి, సహకారం చూపడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. మానసిక సమస్యలు ఎదురైనప్పుడు వాటిని దాచిపెట్టకుండా, అవసరమైన సమయంలో మానసిక ఆరోగ్య నిపుణుల సలహాలు, వైద్య సహాయం తీసుకోవాలని సూచించారు.

మానసికంగా ఆరోగ్యంగా ఉన్న వ్యక్తులే కుటుంబానికి, సమాజానికి మరింత సమర్థవంతంగా సేవలందించగలరని తెలిపారు. మానసిక ఆరోగ్యం అనేది వ్యక్తిగత అంశం మాత్రమే కాదని, అది కుటుంబాల శ్రేయస్సుకు, సమాజ అభివృద్ధికి కూడా కీలకమని అభిప్రాయపడ్డారు.

“మానసిక ఆరోగ్యమే సంపూర్ణ ఆరోగ్యానికి పునాది.. వినడం మన బాధ్యత, అర్థం చేసుకోవడం మన మానవత్వం, అండగా నిలవడం మన సామాజిక బాధ్యత” అనే సందేశంతో ఈ కార్యక్రమం మానసిక ఆరోగ్య ప్రాధాన్యతను చాటిచెప్పింది.

ఈ కార్యక్రమంలో వివిధ రంగాలకు చెందిన మానవతావాదులు, మానసిక ఆరోగ్య నిపుణులు, సామాజిక కార్యకర్తలు, స్నేహితులు తదితరులు పాల్గొన్నారు.

# ధర్మసాగర్ లో ఎంగిలిపూల బతుకమ్మ పండుగ సంబరాలు




సి కె న్యూస్ అక్టోబర్ 10 శనివారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్.స్థానిక ధర్మసాగర్ గ్రామ సర్పంచ్ మాచర్ల జ్యోతి ఏరియా ఆధ్వర్యంలో ఎంగిలిపూల బతుకమ్మ పండుగ పర్వదినాన్ని గ్రామపంచాయతీ ఆనుకొని ఉన్న వేణుగోపాలస్వామి దేవాలయం ఆవరణలో ధర్మసాగర్ ప్రజలందరికీ పండుగ పర్వదినాన్ని జరుపుకుంటున్న వారందరికీ అన్ని వసతులు ఏర్పరిచినారు.తదనంతరం ధర్మసాగర్ గ్రామ సర్పంచ్ మాచర్ల జ్యోతి మాట్లాడుతూ ధర్మసాగర్ లోని ప్రతి కుటుంబాన్ని బతుకమ్మ తల్లి దీవించాలి, ఆ బతుకమ్మ దీవెనలు ప్రతి ఇంటి కుటుంబం పై ఉండాలని ,ఆ బతుకమ్మ తల్లిని ప్రార్థిస్తున్నాను ధర్మసాగర్ గ్రామ ప్రజలందరికీ ఎంగిలిపూల పండుగ బతుకమ్మ, దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ, మల్ల సంవత్సరం వరకు పశుపక్షాదులు, పిల్లాపాపలు, కుటుంబాలు, చల్లగా ఉండాలని ఎటువంటి ప్రకృతి వైపరీత్యాలు, అటంకములు కలగకుండా చూడాలని, భారతదేశంలోని ప్రజలందరూ, ఇతర దేశంలోని ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ధర్మసాగర్ అన్ని కులాల, మతాల ప్రజలు పాల్గొని ఎంగిలి పూల బతుకమ్మ పండుగను కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది, ధర్మసాగర్ పోలీస్ స్టేషన్ సిఐ పోలీస్ సిబ్బంది, విద్యుత్తు డిపార్ట్మెంటు సిబ్బంది, యువతీ యువకులు పాల్గొన్నారు.

# శాంతి 'నవనీతం'

ప్రపంచం యుద్ధాల అంచున ఊగిసలాడుతున్న వేళ నోబెల్ శాంతి నిర్ణయం వచ్చింది. అంతర్జాతీయ చట్టాలు అగ్రరాజ్యాల అహంకారం ముందు కాగితం పులులుగా మిగిలిపోతున్న సమయంలో నార్వే నోబెల్ కమిటీ సాహసోపేతమైన, అర్థవంతమైన ఎంపిక చేసింది. 2026 నోబెల్ శాంతి పురస్కారాన్ని దక్షిణాఫ్రికాకు చెందిన (భారత మూలాలున్న) న్యాయకోవిదురాలు నవనీతం 'నవీ' పిళ్లైకి ప్రకటించింది. శాంతి అంటే కేవలం తుపాకుల మోత ఆగిపోవడం కాదని, న్యాయం నిలబడటమేనని ఈ ఎంపిక ద్వారా ప్రపంచానికి గుర్తు చేసింది. నవీ పిళ్లై జీవితం ఒక పోరాట గాథ. పందొమ్మిదో శతాబ్దంలో తమిళనాడునుంచి ఒప్పంద కూలీలుగా దక్షిణాఫ్రికాలోని నాటల్ చెరకు తోటలకు వలస వెళ్లిన పేద కుటుంబాల వారసురాలు ఆమె. 1941లో డర్బన్‌లో ఒక బస్సు డ్రైవర్ ఇంట్లో పుట్టారు. వర్ణవివక్ష రాజ్యమేలుతున్న సమాజంలో ఒక నల్లజాతి మహిళ న్యాయవాది కావడమే అప్పట్లో అసాధ్యం. అయినా పట్టుదలతో చదువుకున్నారు. స్థానిక భారతీయ సమాజమే చందాలు వేసి ఆమె చదువుకు అండగా నిలిచింది. చదువు పూర్తయ్యాక ఏ న్యాయ సంస్థా ఆమెకు ఉద్యోగం ఇవ్వలేదు. దాంతో 1967లో నాటల్ ప్రావిన్స్‌లో సొంతంగా న్యాయవాద కార్యాలయం తెరిచిన తొలి నల్లజాతి మహిళగా చరిత్ర సృష్టించారు. దాదాపు మూడు దశాబ్దాలపాటు వర్ణవివక్ష వ్యతిరేక ఉద్యమకారుల తరఫున కోర్టుల్లో వాదించారు. పోలీసు చిత్రహింసలను సవాల్ చేశారు. నెల్సన్ మండేలా వంటి నేతలు బందీలుగా ఉన్న రాబెన్ ఐలాండ్ జైలు ఖైదీల హక్కుల కోసం పోరాడారు. ఆమె ధైర్యాన్ని దగ్గరి నుంచి చూసిన మండేలా.. అధ్యక్షుడయ్యాక 1995లో స్వయంగా ఆమెను దక్షిణాఫ్రికా హైకోర్టులో తొలి నల్లజాతి మహిళా న్యాయమూర్తిగా నియమించారు. అదే ఏడాది రువాండా మారణహోమంపై ఏర్పాటైన అంతర్జాతీయ నేర న్యాయస్థానంలో న్యాయమూర్తిగా చేరి తర్వాత దానికి అధ్యక్షురాలయ్యారు. అక్కడే 1998లో ఆమె భాగస్వామిగా ఉన్న ధర్మాసనం ఒక చరిత్రక తీర్పునిచ్చింది. యుద్ధాల్లో మహిళలపై జరిగే అత్యాచారం కూడా మారణహోమ చర్యే అవుతుందని అంతర్జాతీయ న్యాయ చరిత్రలో తొలిసారి తేల్చి చెప్పింది. ఆ తర్వాత ఐసీసీ న్యాయమూర్తిగా, ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల హైకమిషనర్‌గా పనిచేశారు. మహిళలు, చిన్నారులపై జరిగే లైంగిక హింసకు వ్యతిరేకంగా పోరాటం సాగించారు.

నోబెల్ ఎంపిక ప్రాధాన్యం అర్థం కావాలంటే ప్రస్తుత ప్రపంచ పరిస్థితిని చూడాలి. ఉక్రెయిన్‌లో ఏళ్ల తరబడి రక్తపాతం కొనసాగుతోంది. సూడాన్‌లో అంతర్యుద్ధం రగులుతోంది. పశ్చిమాసియాను ఇరాన్ యుద్ధం అగ్నిగుండంగా మారుస్తోంది. ఇలాంటి సమయంలో అంతర్జాతీయ చట్టాన్ని సజీవంగా, ప్రాసంగికంగా ఉంచేందుకు నవీ పిళ్లై చేస్తున్న కృషిని నోబెల్ కమిటీ ప్రత్యేకంగా ప్రస్తావించింది. శాంతియుత ప్రపంచాన్ని కోరుకునే వారందరికీ ఆమె కృషి ఆశాదీపమని కొనియాడింది. ఆమె నేతృత్వంలోని ఐరాస స్వతంత్ర విచారణ కమిషన్ గాజాలో పాలస్తీనియన్లపై ఇజ్రాయెల్ మారణహోమానికి పాల్పడిందని గత ఏడాది నిర్ధారించింది. హమాస్ దాడికి ప్రతిస్పందన పేరిట వేలాది సామాన్యులను, పసిపిల్లలను బలిగొన్న అతి తీవ్ర సైనిక చర్యను ప్రశ్నించడానికి గుండె ధైర్యం కావాలి. అంతులేని యుద్ధాల ప్రస్తుత కాలంలో దురాక్రమణను దురాక్రమణ అని పిలిచే ధైర్యమే ఒక అవసరంగా మారింది. ఆ ధైర్యాన్నే నోబెల్ కమిటీ సత్కరించింది. ఈ ఎంపిక అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కమిటీపై తెచ్చిన ఒత్తిళ్లకు పూర్తి భిన్నమైన సమాధానం కూడా. ఈ పురస్కారం తనకే దక్కాలని ట్రంప్ అరిగిపోయిన గ్రామఫోన్ రికార్డులా పదే పదే చెప్పుకుంటూ వచ్చారు. ఐరాస వేదికపై నుంచే తన పేరును తానే సిఫార్సు చేసుకున్నారు. కానీ కమిటీ తలొగ్గలేదు. 2025లో ఇరాన్ అణు కేంద్రాలపై బాంబుల వర్షం కురిపించాలని ఆదేశించింది ట్రంపే. 2026లో ఆ దేశంపై పూర్తిస్థాయి వైమానిక యుద్ధానికి తెరలేపిందీ ఆయనే. అలాంటి వ్యక్తి శాంతిదూత బిరుదుకు అత్యంత అనర్హుడన్నది స్పష్టం. గత ఏడాది నోబెల్ గ్రహీత, వెనెజువెలా ప్రతిపక్ష నేత మరియా కొరీనా మచాడో తన పతకాన్ని ఓవల్ ఆఫీసులో ట్రంప్ చేతికి అందించడం కూడా కమిటీకి నచ్చి ఉండకపోవచ్చు. -ఎవరి ఒత్తిళ్లకూ లొంగని ఒక న్యాయమూర్తిని నోబెల్ కమిటీ ఎంచుకోవడం యాదృచ్ఛికం కాదు.

ఈ పురస్కారంలో భారత్‌కు సంబంధించిన ఆసక్తికరమైన వైచిత్రి ఉంది. ప్రధాని మోదీతో గొప్ప స్నేహముందని ట్రంప్ చెప్తుంటారు. కానీ ప్రతి అడుగులోనూ

## సంపాదకీయం

భారత్‌ను ఇబ్బంది పెడుతున్నారు. భారతీయ ఎగుమతులపై భారీ సుంకాలు విధించారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత భారత్-పాకిస్థాన్ కాల్పుల విరమణ తన మధ్యవర్తిత్వం వల్లే జరిగిందని పదే పదే చెప్పుకున్నారు. భారత్ ఆ వాదనను స్పష్టంగా తోసిపుచ్చినా ఆయన అదే పాట పాడుతూ వచ్చారు. అలాంటి నేత కలలుగన్న పురస్కారం చివరకు భారత మూలాలున్న ఒక మహిళ చేతికి చేరడం సన్నివేశ వైచిత్రికి పరాకాష్ఠ. మరో చారిత్రక సారూప్యతనూ గుర్తు చేసుకోవాలి. దాదాపు నూట ముప్పై ఏళ్ల క్రితం యువ న్యాయవాది మోహన్‌దాస్ కరంచంద్ గాంధీ ఇదే నాటల్ గడ్డపై జాతి వివక్షకు వ్యతిరేకంగా సత్యాగ్రహ ఆయుధాన్ని తొలిసారి ప్రయోగించారు. అదే డర్బన్ మట్టిలో పుట్టిన నవీ పిళ్లై న్యాయాన్నే ఆయుధంగా చేసుకుని పోరాడారు. ఐదుసార్లు నామినేట్ అయినా గాంధీజీ నోబెల్ శాంతి బహుమతిని అందుకోలేకపోయారు. ఆ లోటు ఆయన స్ఫూర్తికి వారసురాలైన ఒక భారత సంతతి మహిళ ద్వారా కొంతైనా పూడినట్లయింది. అయితే మనం గర్వపడాల్సింది కేవలం ఆమె మూలాల గురించి కాదు, ఆమె నిలబెట్టిన విలువల గురించి. బలవంతుడిదే రాజ్యం అనే సిద్ధాంతం మళ్లీ తలెత్తుతున్న ఈ రోజుల్లో చట్టమే అందరికంటే బలమైనదని ఆమె జీవితం చాటుతోంది. పెద్ద దేశాలు తమకు అనుకూలమైనప్పుడు అంతర్జాతీయ చట్టాన్ని పొగడటం, ప్రతికూలమైనప్పుడు పక్కన పడేయడం పరిపాటిగా మారింది. అలాంటి కాలంలో ఈ పురస్కారం ప్రపంచ నాయకులకు ఒక సూటి సందేశం. శాంతి అంటే బాంబులతో ప్రత్యర్థిని లొంగదీసుకోవడం కాదు. బాధితులకు న్యాయం జరిగేలా చూడటం, దోషులను జవాబుదారీ చేయడమే అసలైన శాంతి. ప్రపంచ వేదికపై 'విశ్వగురువు'గా ఎదగాలని ఆశిస్తున్న భారత్ కూడా అంతర్జాతీయ చట్టాల పరిరక్షణలో మరింత స్పష్టమైన, నైతికమైన గళం వినిపించాలి. డిసెంబర్ 10న ఓస్లోలో జరిగే వేడుకలో ఆ పతకం ఆమె చేతికి చేరనుంది. ఈసారి అది సరైన చేతుల్లోకే వెళ్తోంది. మరెవరి చేతుల్లోకీ బదిలీ కాదని కూడా గట్టిగా నమ్మవచ్చు.

## పనికొచ్చే పలుకు



# 'ఫ్లెక్స్' వద్దు.. ఫ్యూచర్ ముద్దు!

ఇన్‌స్టాగ్రామ్ ఓపెన్ చేస్తే చాలు, ఒకరు గోవా ట్రిప్ రీల్ పెడతారు. మరొకరు కొత్త ఐఫోన్ అన్‌బాక్సింగ్ వీడియో పోస్ట్ చేస్తారు. ఇంకొకరు ఖరీదైన కేఫ్‌లో బ్రంచ్ ఫొటోలు షేర్ చేస్తారు. ఇవన్నీ చూస్తుంటే మనకు తెలియకుండానే లోపల ఒత్తిడి మొదలవుతుంది. 'అందరూ లైఫ్ ఎంజాయ్ చేస్తున్నారు, నేను మాత్రమే వెనకబడిపోయాను' అనిపిస్తుంది. దీన్నే ఈతరం భాషలో 'ఫోమో' (ఫియర్ ఆఫ్ మిస్సింగ్ ఔట్) అంటారు. ఆ భయంతోనే చాలామంది 'బై నౌ పే లేటర్' ఆప్షన్ నొక్కేస్తారు. క్రెడిట్ కార్డు స్వైప్ చేసేస్తారు. జీతం అకౌంట్‌లో పడకముందే ఈఎంఐలు కాచుకు కూర్చుంటాయి. నెల మధ్యలోనే బ్యాలెన్స్ సున్నాకు చేరుతుంది. మళ్లీ జీతం కోసం ఎదురుచూపులు. ఇదొక అంతులేని లూప్!

ఈ లూప్‌నుంచి బయటపడాలని నిర్ణయించుకున్న రోజు మీ జీవితంలో నిజమైన మలుపు. కానీ ఒక చిన్న ట్విస్టుంది. ఆ మార్పు ఎవరి కంటికీ కనిపించదు. మీరు పాత అప్పులు తీర్చడం మొదలెడతారు. వీకెండ్ పార్టీలకు 'నో' అంటారు. ప్రతి నెలా కొంత డబ్బు పొదుపుకు, పెట్టుబడికి మళ్లిస్తారు. అప్పుడు మీ ఫ్రెండ్స్ 'వీడు పిసినారైపోయాడురా' అని గ్రూప్ చాట్‌లో జోకులేస్తారు. బంధువులేమో 'పాపం, ఇంకా సెటిల్ కాలేదు' అని జాలి పడతారు. పాత బైక్‌నే నడుపుతున్నావేంటని, అదే ఫోన్ ఇంకా వాడుతున్నావేంటని ప్రశ్నిస్తారు.

వాళ్లను అలాగే అనుకోనివ్వండి. ఎందుకంటే నిజమైన సంపద ఎప్పుడూ గోల చేయదు. నిశ్శబ్దంగా, చడీచప్పుడు లేకుండా పెరుగుతుంది. ఒక విత్తనం మట్టిలో వేర్లు పాతుకునే దశలో పైకి ఏమీ కనిపించదు. వెదురు మొక్క కూడా మొదటి కొన్నేళ్లు భూమి లోపలే బలపడుతుంది. తర్వాతే ఒక్కసారిగా ఆకాశంవైపు దూసుకెళ్తుంది. మీ పొదుపు కూడా అంతే. చక్రవడ్డీ (కాంపౌండింగ్) అనే మ్యాజిక్ ఓపిక పట్టినవాళ్లకే ఫలితం చూపిస్తుంది. ఇరవైల్లో నెలనెలా చిన్న మొత్తాలతో మొదలుపెట్టిన పొదుపు ముప్పైల చివరికి వచ్చేసరికి మీకు ఎవరి మీదా ఆధారపడాల్సిన అవసరం లేని స్వేచ్ఛనిస్తుంది. అదే అసలైన 'ఫ్లెక్స్'.

ఇక్కడ ఒక విషయం అర్థం చేసుకోవాలి. ఖర్చు చేయడం వేరు, సంపన్నుడిగా ఉండటం వేరు. ఖరీదైన కారు ఉన్నవాడు ధనవంతుడని అనుకుంటాం. కానీ ఆ కారు ఈఎంఐ మీద ఉంటే అది అతని సంపద కాదు, బ్యాంకుది. కనిపించే వైభవం చాలాసార్లు అప్పుల పునాదిపైనే నిలబడి ఉంటుంది. కనిపించని సంపదే అసలైన భద్రత. ఉద్యోగం పోయినా, అనారోగ్యం వచ్చినా, ఆకస్మిక అవసరం ఎదురైనా తట్టుకుని నిలబడే శక్తి దానికే ఉంటుంది.

మరి లైఫ్‌స్టయిల్‌ను ఎలా మార్చుకోవాలి? ముందుగా 'అవసరం', 'కోరిక' మధ్య తేడా గుర్తించండి. ఏదైనా కొనాలనిపించినప్పుడు ఒక రోజు ఆగండి. ఇరవై నాలుగు గంటల తర్వాత కూడా అది అవసరం అనిపిస్తేనే కొనండి. చాలా కోరికలు ఆ ఒక్క రోజులోనే ఆవిరైపోతాయి. రెండోది, జీతం రాగానే ముందు మీకు మీరే చెల్లించుకోండి. అంటే పొదుపు మొత్తాన్ని పక్కన పెట్టిన తర్వాతే మిగిలిన డబ్బుతో ఖర్చులు చేయండి. మూడోది, ఇతరుల హైలైట్ రీల్స్‌తో మీ బిహైండ్-ద-సీన్స్ జీవితాన్ని పోల్చుకోవడం మానేయండి. సోషల్ మీడియాలో కనిపించేది జీవితంలోని ఒక్క ఫ్రేమ్ మాత్రమే, పూర్తి సినిమా కాదు.

ఇది పిసినారితనం కాదు, ఆర్థిక క్రమశిక్షణ. ఎంజాయ్‌మెంట్‌ను శాశ్వతంగా వదులుకోమని కాదు. ఈరోజు కొంచెం ఓపిక పడితే రేపు ఎలాంటి టెన్షన్ లేకుండా ఎంజాయ్ చేయవచ్చు. ఈరోజు మిమ్మల్ని చూసి నవ్వినవాళ్లే రేపు మీ దగ్గరికి సలహా కోసం వస్తారు. అప్పటివరకు నిశ్శబ్దంగా మీ పని మీరు చేసుకుంటూ వెళ్లండి. ఎందుకంటే గెలుపు ఎప్పుడూ ప్రకటనతో రాదు, ఫలితంతోనే మాట్లాడుతుంది!!

# ప్రజాస్వామ్యానికి అగ్ని పరీక్ష!?

దేశ రాజధాని దిల్లీ ముట్టడిలో ఉన్న నగరాన్ని తలపిస్తోంది. సరిహద్దుల్లో మేకుల పట్టీలు పరిచారు. గగనతలంలో డ్రోన్ల నిఘా సాగించారు. 30 వేలకు పైగా పోలీసు, పారామిలిటరీ బలగాలను మోహరించారు. రెండు వందల యాభై రైళ్లను రద్దుచేశారు. నలభై ఐదు మెట్రో స్టేషన్లు మూసేశారు. కోర్టులు వర్చువల్‌గా నడుస్తున్నాయి. ఇంత భారీ బందోబస్తు ఏ ఉగ్రవాద ముప్పు కోసమో, విదేశీ దాడి కోసమో కాదు. కేవలం జంతర్ మంతర్ వద్ద జరగాల్సిన ఒక యువజన నిరసనను ఆపడం కోసం. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని, ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్)ను నిలిపివేయాలని కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) ఆందోళనకు పిలుపునిచ్చింది. నిరసన మొదలవకముందే ఆ పార్టీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే, నేతలు సౌరవ్ దాస్, ఆశుతోష్ రంకాలను విమానాశ్రయంలోనే నిర్బంధించారు. యూట్యూబర్ ధ్రువ్ రాఠీ సహా వందలాది మందిని ముందస్తుగా అదుపులోకి తీసుకున్నారు. ఈ ఉద్యమం పుట్టుకే ఒక వ్యంగ్యం. నిరుద్యోగ యువతను బొద్దింకలతో పోలుస్తూ ఈ ఏడాది మేలో వచ్చిన ఒక న్యాయస్థాన వ్యాఖ్య దీనికి నాంది. దానికి నిరసనగా సోషల్ మీడియాలో సరదాగా మొదలైన ఈ వేదిక చూస్తుండగానే కోట్లాది యువతను ఆకర్షించింది. జులైలో నీట్ ప్రశ్నపత్రం లీకేజీ వివాదంపై ఈ ఉద్యమం సాగించిన పోరాటం కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాకు దారితీసింది. ఆ విజయంతో ఉత్సాహం పొందిన సీజేపీ ఇప్పుడు ఏకంగా రాజ్యాంగ సంస్థ అధిపతినే లక్ష్యంగా చేసుకుంది. సెప్టెంబర్ చివరి వారంలో ఒక జాతీయ పత్రిక ఒక కథనం ప్రచురించింది. ఓటరు జాబితా సవరణ విషయంలో మిగతా ఇద్దరు ఎన్నికల కమిషనర్లు పది నెలల్లో కనీసం పధ్నాలుగు సార్లు సీఈసీ వద్ద అభ్యంతరాలు లేవనెత్తారని ఆ కథనం పేర్కొంది. ఆ కథనమే ఈ ఆగ్రహానికి ఆజ్యం పోసింది. 48 గంటల అల్టిమేటం ముగిశాక గాంధీ జయంతి రోజున ముంబయి శివాజీ పార్కులో సీజేపీ నిరసన మొదలైంది. తర్వాత దిల్లీలో వందలమందిని నిర్బంధించారు. ఈనెల 8న బెంగళూరు ఫ్రీడమ్ పార్కులో నటుడు ప్రకాశ్ రాజ్ నేతృత్వంలో భారీ సభ జరిగింది. మహారాష్ట్ర, ఉత్తర్‌ప్రదేశ్, పశ్చిమ బెంగాల్‌లలో వేలాది కార్యకర్తలను దిల్లీకి రాకుండానే అడ్డుకున్నారని సీజేపీ ఆరోపిస్తోంది. "ఇక ఎమర్జెన్సీ ప్రకటిస్తే సరిపోతుంది కదా" అంటూ దీప్కే చేసిన వ్యాఖ్య ఉద్యమకారుల ఆవేదనకు అద్దం పడుతోంది.

ఈ పరిణామాలు ఇప్పుడు ఒక యువజన ఉద్యమ పరిధిని దాటిపోయాయి. జాతీయ రాజకీయాలను కుదిపేస్తున్నాయి. కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా కూటమి ఈనెల 6 నుంచి వరుసగా మూడు రోజులు దిల్లీ వీధుల్లో ఆందోళనలు చేసింది. ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలను రెండు రోజుల్లో రెండుసార్లు పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సర్ ప్రక్రియలో కోట్లాది ఓట్లను తొలగించారని విపక్షాలు ఆరోపిస్తున్నాయి. 'ఓట్ చోరీ' జరిగిందని, జ్ఞానేశ్ కుమార్ చట్టబద్ధమైన సీఈసీయే కాదని రాహుల్ గట్టిగా చెబుతున్నారు. రాష్ట్రపతిని కలిసి విపక్షాలు తమ వాదనను వినిపించాయి. పార్లమెంటులో సీఈసీ తొలగింపు తీర్మానానికి సన్నాహాలు చేస్తున్నాయి. సుప్రీంకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలైంది. మరోవైపు కేరళ మాజీ ప్రధాన కార్యదర్శి జిజి



థామ్సన్ చేసిన ఆరోపణ సీఈసీని మరింత ఇరుకున పెట్టింది. తాను ప్రభుత్వ సర్వీసులో ఉండగానే బీజేపీ టికెట్‌పై పోటీ చేయాలని జ్ఞానేశ్ కుమార్ సూచించారన్నది ఆ ఆరోపణ. అయితే ఈ వివాదంలో అసలైన ఆసక్తికర కోణం ఎన్డీయే శిబిరం నుంచే వస్తోంది. కేంద్ర మంత్రి, ఎల్జేపీ (రాంవిలాస్) అధినేత చిరాగ్ పాశ్వాన్ స్పందించారు. ప్రజల సందేహాలను తీర్చి వారి నమ్మకాన్ని నిలబెట్టాల్సిన బాధ్యత సీఈసీదేనని స్పష్టం చేశారు. టీడీపీ లోక్‌సభాపక్ష నేత లావు శ్రీకృష్ణదేవరాయలు సైతం మాట్లాడారు. ఏపీలో సర్ పారదర్శకంగానే జరిగిందంటూనే, ఎన్నికల సంఘం వివరణ ఇస్తే ప్రజల విశ్వాసం బలపడుతుందని సూచించారు. రాష్ట్రీయ లోక్ మోర్చా కూడా ఇదే తరహా ఆందోళన వ్యక్తం చేసింది. అధికార కూటమి భాగస్వాములే వివరణ కోరడం చిన్న విషయం కాదు. బీజేపీ మాత్రం ఎన్నికల సంఘానికి గట్టిగా అండగా నిలుస్తోంది. వరుస ఓటముల నిస్పృహతోనే విపక్షాలు ఈ దుష్ప్రచారానికి దిగాయని ఆరోపిస్తోంది. ఎన్నికల సంఘం సైతం తన వైఖరిని వెల్లడించింది. ఏ సంస్థలోనైనా అధికారుల మధ్య భిన్నాభిప్రాయాలు సహజమని, తమ చర్యలన్నీ చట్టబద్ధమేనని వాదిస్తోంది. సామాజికవేత్తలు మాత్రం మరో ప్రశ్న సంధిస్తున్నారు. నిరసనలకు కేటాయించిన జంతర్ మంతర్‌లోనే శాంతియుత అసమ్మతికి చోటు లేకపోతే ప్రజాస్వామ్యంలో నిరసనకు ఇంకెక్కడ స్థానం ఉంటుందని యోగేంద్ర యాదవ్ వంటివారు నిలదీస్తున్నారు.

ఈ పరిణామాలు ఏ దిశగా సాగుతున్నాయో అంచనా వేయాలంటే రెండు వైపులా లోపాలను నిష్పాక్షికంగా చూడాలి. ప్రభుత్వం అనుసరిస్తున్న అణచివేత వ్యూహం స్వల్పకాలంలో నిరసనను అడ్డుకోగలదేమో. కానీ దీర్ఘకాలంలో అది ఉద్యమానికే కొత్త ఊపిరి పోస్తుంది. రైళ్లు రద్దు చేసి, మెట్రోలు మూసి, విద్యార్థులను రైళ్లలోనుంచే దించి నిర్బంధించడం వంటి చర్యలు మరో ప్రశ్నను లేవనెత్తుతున్నాయి. ఒక సాధారణ నిరసనకు ప్రభుత్వం ఇంతగా ఎందుకు భయపడుతోందన్నదే ఆ ప్రశ్న. శ్రీలంక, బంగ్లాదేశ్, నేపాల్‌వంటి పొరుగు దేశాల్లో యువత ఆగ్రహం ప్రభుత్వాలనే కుదిపేసిన ఉదంతాలు కళ్ల ముందే ఉన్నాయి. భారత ప్రజాస్వామ్య వ్యవస్థలు వాటికంటే ఎంతో బలమైనవి. అయినా యువత గొంతును లాఠీలతో నొక్కిపెట్టాలనుకోవడం వివేకం అనిపించుకోదు. అదే సమయంలో సీజేపీ నేతలు కూడా ఆత్మపరిశీలన చేసుకోవాలి. ఒక రాజ్యాంగ సంస్థ అధిపతిని 'అతిపెద్ద దేశద్రోహి' అంటూ దూషించడం ఉద్యమ నైతికతను దెబ్బతీస్తుంది. ఆరోపణలు ఎంత తీవ్రమైనవైనా వాటిని నిరూపించాల్సిన వేదికలు న్యాయస్థానాలు, పార్లమెంటే. సీఈసీని తొలగించాలంటే సుప్రీంకోర్టు న్యాయమూర్తిని తొలగించినంత కఠినమైన ప్రక్రియ ఉంటుంది. దానికి పార్లమెంటు ఉభయ సభల్లో మూడింట రెండొంతుల మెజారిటీ అవసరం. విపక్షాల బలాన్ని చూస్తే తొలగింపు తీర్మానం నెగ్గడం దాదాపు అసాధ్యం. కాబట్టి ఈ పోరాటం చివరకు నైతిక ఒత్తిడి స్థాయిలోనే తేలే అవకాశం ఎక్కువ. ఆ ఒత్తిడికి ఎన్డీయే మిత్రపక్షాల గొంతు తోడైతే పరిస్థితి మారవచ్చు. బిహార్, ఆంధ్రప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో ఓటర్ల సెంటిమెంట్‌ను పట్టించుకోవాల్సిన భాగస్వాముల ఒత్తిడి పెరిగితే కేంద్రం దిగిరాక తప్పదు.

ఈ సంక్షోభం నుంచి బయటపడేందుకు ఉన్న మార్గం ఒక్కటే. ఎన్నికల సంఘం మౌనం వీడాలి. సర్ ప్రక్రియలో తొలగించిన, చేర్చిన ఓట్ల వివరాలను పారదర్శకంగా బయటపెట్టాలి. కమిషనర్ల మధ్య తలెత్తిన విభేదాలపై స్వతంత్ర సమీక్షకు అంగీకరించాలి. జులైలో విద్యార్థి ఉద్యమంతో చర్చలు జరిపినట్టే.. ఇప్పుడూ ప్రభుత్వం సంప్రదింపుల మార్గం తెరవాలి. ఎన్నికల సంఘం విశ్వసనీయతే భారత ప్రజాస్వామ్యానికి పునాది. ఆ పునాదిపై అనుమానపు నీడలు పడితే ఎవరు గెలిచినా ఓడేది ప్రజాస్వామ్యమే! బొద్దింకలని ఈసడించుకున్న యువతే ఇప్పుడు వ్యవస్థల జవాబుదారీతనాన్ని ప్రశ్నిస్తోంది. ఆ ప్రశ్నకు బలప్రయోగం సమాధానం కాదు, పారదర్శకతే సరైన జవాబు! ■



చిన్న పిల్లలకు పెద్దగా ఎంపికలుండవు. ఎక్కడ ఉండాలి? ఏం తినాలి? ఎక్కడికి వెళ్లాలి? మాట వినకపోతే ఏం చేయాలి? అనేవన్నీ తల్లిదండ్రులుగా మీరే నిర్ణయిస్తారు. అయితే పిల్లలపై పూర్తి నియంత్రణ సాధించడమే పెంపకం కాదు. వారు పెద్దయి, స్వతంత్రంగా ఎదిగిన తర్వాత కూడా మిమ్మల్ని గౌరవిస్తూ, మీ సలహాలను వినేలా తీర్చిదిద్దడమే తల్లిదండ్రులు సాధించే అసలైన విజయం. పిల్లల చేయి పట్టుకుని నడిపించే రోజులు కొన్నే, మనసు పట్టుకుని నిలిచే బంధం జీవితాంతం. భయంతో పొందిన విధేయత వయసుతో పాటు కరిగిపోతుంది, ప్రేమతో పొందిన గౌరవం కాలంతో పాటు బలపడుతుంది. అదుపు చేసినవారిని పిల్లలు దాటి వెళ్తారు, నమ్మకం నేర్పినవారిని పిల్లలు ఎప్పటికీ వెతుక్కుంటూ వస్తారు.

-మహాదేవ

## వింతల్లో వింతలు

# బర్గర్ కింగ్.. బంపర్ ఆఫర్!




"తిన్నంత తిను!" అంటూ జపాన్‌లోని బర్గర్ కింగ్ ఓ బంపర్ ఆఫర్ ప్రకటించింది. అయితే ఇక్కడే ఓ చిన్న మెలిక ఉంది. ముందుగా 'బ్లాక్ బర్గర్ మీల్' ఆర్డర్ చేసి, దాన్ని పూర్తిగా లాగించేయాలి. తర్వాత రసీదు, ర్యాపర్ కౌంటర్‌లో చూపిస్తేనే అన్‌లిమిటెడ్ బర్గర్లు, ఫ్రైస్ వడ్డిస్తారు. అదీ కేవలం 30 నిమిషాల్లోనే. అంటే తినడం కూడా టైమ్ లిమిట్‌తో కూడిన పరీక్షే. 2001లో మూతపడి, 2007లో తిరిగి తెరిచిన బర్గర్ కింగ్ ఐదో వార్షికోత్సవ సంబరమిది. ఆఫర్ మంచిదే, కానీ కడుపుకు కూడా కొంచెం ఖాళీ ఉండాలి సుమీ!







# బాక్సాఫీస్‌కు దసరా పరీక్ష!

గత కొన్నేళ్లుగా టాలీవుడ్‌లో అనూహ్య పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. ఒకప్పుడు స్టార్ హీరోల సినిమాలు విడుదల వుతున్నాయంటే థియేటర్ల వద్ద సందడి కనిపించేది. కానీ ఇటీవల సరైన అక్యుపెన్సీ లు లేక థియేటర్లు ఖాళీగా దర్శనమిస్తున్న పరిస్థితులు ఎదురవుతున్నా యి. దీనికి సరైన కంటెంట్ లేకపోవడమా? స్టార్ హీరోల సినిమాలు ఆలస్యంగా విడుదలవు తుండటమా? కారణాలేవైనా.. టాలీవుడ్‌ను డ్రై సీజన్ వెంటాడుతూనే ఉంది. ఈ ఏడాది పరిస్థితులను పరిశీలిస్తే సంక్రాంతి సీజన్ తర్వాత బాక్సాఫీస్ వద్ద ఆశించిన స్థాయిలో సందడి కనిపించలేదు. 'ధురంధర్-2', 'ఉస్తాద్' వంటి సినిమాల రాకతో మళ్లీ థియేటర్ల వద్ద కళ కనిపించిం దనే అభిప్రాయం వ్యక్తమైంది. ఆ తర్వాత 'పెద్ది' విడుదల వరకు బాక్సాఫీస్ పరిస్థితి అంతంతమాత్రంగానే సాగింది. 'పెద్ది' తర్వాత పరిస్థితులు కొంత మెరుగుపడగా, 'ది ప్యారడైజ్' వరకు థియేటర్లలో ప్రేక్షకుల ఆసక్తి కొనసాగినట్లు కనిపించింది.

అయితే 'ది ప్యారడైజ్' ఆశించిన స్థాయిలో సుదీర్ఘ థియేట్రికల్ రన్‌ను కొనసాగించలేకపోవడంతో మళ్లీ బాక్సాఫీస్ వద్ద సందడి తగ్గుతోందనే చర్చ మొదలైంది. ప్రేక్షకులను థియేటర్లకు రప్పించే బలమైన సినిమాల కోసం సినీ పరిశ్రమ ఎదురు చూస్తోంది. ఈ నేపథ్యంలో దసరా కానుకగా రానున్న 'జైలర్-2', 'రణబాలి' చిత్రాలపై అందరి దృష్టి పడింది. ప్రస్తుతానికి ఈ సినిమాలపై భారీస్థాయిలో హైప్ కనిపించక పోయినా, ప్రేక్షకులను థియేటర్లకు రప్పించే సామర్థ్యం వీటికిఉందనే అంచనాలు ఉన్నా యి. దసరా సెలవులు కూడా ఈ చిత్రాలకు కలిసొచ్చే అవకాశం ఉంది. అయితే బాక్సాఫీస్ వద్ద ఈ సినిమాల భవిష్యత్తును నిర్ణయించేది ప్రేక్షకుల స్పందనే. మంచి టాక్ వస్తే వసూళ్లు పుంజుకునే అవకాశం ఉంది. లేదంటే టాలీవుడ్‌లో మరోసారి డ్రై సీజన్ పరిస్థితులు ఎదురయ్యే ప్రమాదం ఉంది. మరి దసరా సినిమాలు బాక్సాఫీస్‌కు ఎంతవరకు ఊపునిస్తాయో చూడాలి.

ఫోటో స్టార్!



ఆషికా రంగనాథ్



# రెమ్యూనరేషన్‌పై శ్రీనిధి క్లారిటీ..

సినిమా ఇండస్ట్రీలో ఓ భారీ విజయం అందుకున్న తర్వాత హీరోలు, హీరోయిన్ల పారితోషికాలపై రకరకాల వార్తలు ప్రచారంలోకి రావడం సహజం. ముఖ్యంగా పాన్ ఇండియా స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్న నటీనటుల రెమ్యునరేషన్లపై అభిమానుల్లో ఆసక్తి ఎక్కువగా ఉంటుంది. తాజాగా 'కేజీఎఫ్' సినిమాలతో దేశవ్యాప్తంగా గుర్తింపు సంపాదించుకున్న కన్నడ నటి శ్రీనిధి శెట్టి పారితోషికంపై ఇలాంటి ప్రచారమే తెరపైకి వచ్చింది. ఆమె ఒక్కో సినిమాకు రూ.7 కోట్ల నుంచి రూ.8 కోట్ల వరకు తీసుకుంటున్నారంటూ వార్తలు చక్కర్లు కొట్టాయి. ఈ ప్రచారంపై శ్రీనిధి స్పందించినట్లు సమాచారం. ఒక్కో సినిమాకు భారీ మొత్తంలో పారితోషికం తీసుకుంటున్నారంటూ వస్తున్న వార్తలను శ్రీనిధి శెట్టి ఖండించినట్లు కథనాలు పేర్కొంటున్నాయి. ఇప్పటివరకు తాను నటించిన సినిమాల సంఖ్యను పరిశీలిస్తే.. తన రెమ్యునరేషన్‌పై జరుగుతున్న ప్రచారం ఆశ్చర్యం కలిగిస్తోందని ఆమె చెప్పినట్లు తెలుస్తోంది. కేవలం పుకార్ల ఆధారంగా ఇలాంటి వార్తలను నమ్మవద్దని సూచించినట్లు సమాచారం. సినిమాలను ఎంపిక చేసుకునేటప్పుడు పారితోషికానికే ప్రాధాన్యం ఇవ్వనని శ్రీనిధి స్పష్టం చేసినట్లు కథనాలు వెల్లడిస్తున్నాయి. తనకు నచ్చిన కథ, అందులో తన పాత్రకు ఉన్న ప్రాధాన్యం, సినిమా నాణ్యత వంటి అంశాలనే ప్రధానంగా పరిగణనలోకి తీసుకుంటానని ఆమె పేర్కొన్నట్లు తెలుస్తోంది. డబ్బు సంపాదించడమే లక్ష్యమైతే 'కేజీఎఫ్' విజయం తర్వాత వరుసగా అనేక ప్రాజెక్టులకు అంగీకరించి ఉండేదాన్నని ఆమె అభిప్రాయపడినట్లు సమాచారం.

# నాని.. చెఫ్ టు గ్యాంగ్‌స్టర్!

నేచురల్ స్టార్ నాని వరుస సినిమాలతో బిజీగా ఉన్నారు. ఆయన నటించిన తాజా చిత్రం 'ది ప్యారడైజ్' భారీ ఓపెనింగ్స్ సాధించి, కెరీర్‌లోనే అత్యధిక వసూళ్లు సాధించిన సినిమాగా నిలిచినట్టు ప్రచారం జరుగుతోంది. ఈ సినిమా తర్వాత ఎక్కువ విరామం తీసుకోకుండానే మరో క్రేజీ ప్రాజెక్ట్‌తో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు నాని సిద్ధమవుతున్నారు. యువ దర్శకుడు సుజీత్ దర్శకత్వంలో 'బ్లడీ రోమియో' అనే యాక్షన్ చిత్రంలో ఆయన నటించనున్నారు. ఈ సినిమాకు సంబంధించి తాజాగా ఆసక్తికరమైన అప్‌డేట్ వినిపిస్తోంది. నాని ఇకపై 'గ్యాంగ్‌స్టర్ మోడ్'లోకి వెళ్లనున్నట్టు తెలుస్తోంది. ఈ చిత్రంలో ఆయన చెఫ్‌గా కనిపించడంతోపాటు గ్యాంగ్‌స్టర్ పాత్రలోనూ అలరించనున్నట్టు సమాచారం. విభిన్నమైన పాత్రలు, యాక్షన్ అంశాలతో తెరకెక్కనున్న సినిమాపై అభిమానుల్లో ఇప్పటికే ఆసక్తి నెలకొంది. తాజా సమాచారం ప్రకారం, అక్టోబర్ 16 లేదా 17 నుంచి నాని 'బ్లడీ రోమియో' షూటింగ్‌లో పాల్గొనే అవకాశమున్నట్టు తెలుస్తోంది. అయితే షూటింగ్ ప్రారంభ తేదీపై చిత్ర బృందం నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. 'బ్లడీ రోమియో' చిత్రాన్ని నిహారిక ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మిస్తోంది. వచ్చే ఏడాది ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ భావిస్తున్నట్టు సమాచారం. నాని చెఫ్‌గా, గ్యాంగ్‌స్టర్‌గా రెండు భిన్నమైన షేడ్స్‌లో కనిపించనున్నారనే వార్త సినిమాపై అంచనాలను పెంచుతోంది. షూటింగ్ ప్రారంభం, ఇతర నటీనటులు, విడుదల తేదీకి సంబంధించిన వివరాలపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది.




# కంటెంట్ ఉంటే చాలు..

## రూ.2 కోట్ల కన్నడ సినిమా రూ.50 కోట్ల దిశగా

సినిమా బాగుంటే ప్రేక్షకులు తప్పకుండా ఆదరిస్తారనే మాటను కన్నడ చిత్రం 'ప్రేమద ఊరాలి' మరోసారి నిజం చేస్తోంది. విడుద లకు ముందు పెద్దగా అంచనాలు లేకుండా థియేటర్లలోకి వచ్చిన ఈ సినిమా ఇప్పుడు బాక్సాఫీస్ వద్ద సంచలనం సృష్టిస్తున్నట్టు సమాచారం. భారీ ప్రచారం, స్టార్ హీరోలు, భారీ బడ్జెట్ లేకుండానే కేవలం కంటెంట్‌తో ప్రేక్షకులను ఆకట్టు కుంటూ వసూళ్లలో దూసుకుపోతోంది. కేవలం రూ.2 కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కిన చిత్రం త్వరలోనే కర్ణాటకలో రూ.50 కోట్ల వసూళ్ల మార్కును అందుకుంటుందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

### మౌత్ టాక్‌తో పెరిగిన వసూళ్లు

'ప్రేమద ఊరాలి' విడుదలైన తొలిరోజుల్లో బాక్సాఫీస్ వద్ద పెద్దగా ప్రభావం చూపలేక పోయింది. అయితే సినిమా చూసిన ప్రేక్షకు ల నుంచి మంచి స్పందన రావడంతో పరిస్థితి మారిపోయింది. మౌత్ టాక్ బల పడటంతో రోజురోజుకూ థియేటర్లకు వచ్చే ప్రేక్షకుల సంఖ్య పెరిగింది. ముఖ్యంగా కుటుంబ ప్రేక్షకులు ఈ సినిమాకు అండగా నిలుస్తుండటం విశేషం.కథలోని భావోద్వేగా లు, కుటుంబ సంబంధాల చుట్టూ సాగే సన్నివేశాలు ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నా యి. దీంతో తొలుతనెమ్మదిగా సాగిన వసూళ్లు క్రమంగా పుంజు కున్నట్లు తెలుస్తోంది.

### సహజమైన కథే ప్రధాన బలం

గ్రామీణ నేపథ్యంలో సాగే ఈ చిత్రంలో కుటుంబ సంబంధాలు, మనుషుల మధ్య అనుబంధాలు, భావోద్వేగాలకు ప్రాధాన్యం ఇచ్చారు. భారీ యాక్షన్ సన్నివేశాలు, విజువల్ హంగుల కంటే కథలోని సహజత్వం, పాత్రల మధ్య భావోద్వేగాలే సినిమాకు ప్రధాన బలంగా నిలిచినట్లు ప్రేక్షకుల స్పందనను బట్టి తెలుస్తోంది. మంచి కథ ఉంటే భారీ బడ్జెట్ అవసరం లేకుండానే విజయాన్ని అందు కోవచ్చని ఈ సినిమా మరోసారి నిరూపి స్తోందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

### 'టాక్సిక్' వసూళ్లను దాటుతుందా?

కేవలం రూ.2 కోట్ల నిర్మాణ వ్యయంతో రూపొందిన చిత్రానికి రూ.50కోట్ల వసూళ్ల స్థాయిలో ఆద రణ లభించనుందనే అంచనాలు ఇప్పుడు ఆసక్తిని పెంచుతున్నాయి. ఇదే జోరు కొనసాగితే 2026లో కర్ణాటకలో అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రాల జాబితాలో 'ప్రేమద ఊరాలి' కీలక స్థానాన్ని దక్కించుకునే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు భావిస్తున్నాయి. మరోవైపు, 'టాక్సిక్' సాధించినట్లు చెబుతున్న రూ.80కోట్ల వసూ ళ్లను ఈ చిన్న బడ్జెట్ చిత్రం అధిగమి స్తుందా అన్నది ఆసక్తికరంగా మారింది. అయితే రూ.50 కోట్లు, రూ.80 కోట్ల వసూళ్లకు సంబంధించిన అంచనాలు, గణాంకాలను అధికారిక బాక్సాఫీస్ వివరాలతో నిర్ధారించాల్సి ఉంది.







# 'కాకా'తో బాక్సాఫీస్ బద్దలేనా?




మెగాస్టార్ చిరంజీవి హీరోగా, బ్లాక్‌బస్టర్ దర్శకుడు కొల్లి బాబీ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న క్రేజీ ప్రాజెక్ట్ 'కాకా'. ఈ సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొనగా.. ఎప్పు డెప్పుడు విడుదలవుతుందా? అని అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. షూటింగ్ కూడా దాదాపు పూర్తి కావడంతో సినిమా విడుదలకు సంబంధించిన అప్‌డేట్స్‌పై ఉత్కంఠ పెరుగు తోంది. ఇదిలా ఉంటే, ఈ సినిమాపై సంగీత దర్శకుడు ఎస్‌ఎస్ థమన్ తనదైన శైలిలో అంచనాలను మరింత పెంచు తున్నారు. చిరంజీవి తో కలిసి ఉన్న ఓ క్లిప్‌ను పంచుకుంటూ.. 'ఆల్‌టైమ్ రికార్డులు గ్యారెంటీ' అంటూ ధీమా వ్యక్తం చేశారు. థమన్ వ్యాఖ్యలతో సినిమాపై చిత్ర బృందానికి ఉన్న నమ్మకం ఏమిటో అర్థమవుతోంది. మరోవైపు, మేకర్స్ కూడా ఈ సినిమాతో బాక్సాఫీస్ వద్ద భారీ ప్రభావం చూపిం చాలనే ఉత్సాహంతో ఉన్నట్టు తెలుస్తోంది. చిరంజీవి ఇమేజ్‌కు తగ్గట్టుగా దర్శకుడు కొల్లి బాబీ ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నట్టు సమాచారం. దీనికి థమన్ సంగీతం కూడా తోడవడంతో అభి మానుల్లో అంచనాలుపెరుగుతున్నాయి. ముఖ్యంగా చిరంజీవిని తెరపై కొత్తగా చూపించే అంశాలు సినిమాలో ఎలా ఉండబోతు న్నాయన్న ఆసక్తి నెలకొంది. ఈ చిత్రంలో యువ హీరోయిన్ అనస్వర కీలక పాత్రలో నటిస్తోంది. కేవీఎన్ ప్రొడక్షన్స్ సంస్థ నిర్మిస్తున్న ఈ సినిమాను జనవరి 13న గ్రాండ్‌గా విడుదల చేసేందుకు మేకర్స్ సిద్ధమవుతున్నారు. అయితే థమన్ చెబుతు న్నట్లుగా ఈచిత్రం బాక్సాఫీస్‌వద్ద నిజంగానేఆల్‌టైమ్ రికార్డులు సృష్టిస్తుందా? అన్నది సినిమా విడుదలయ్యాకే తేలనుంది.